


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 222, పేజీలు - 08
ఆదివారం, జనవరి 25, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# పుర పోరులో జాగృతి

## - సింహం గుర్తుపై బీఆర్ఎస్‌కు సవాల్




(గౌటీ బాల సాయి తిలక్ - ప్రశ్న న్యూస్)

కల్వకుంట్ల కవిత.. భారత రాష్ట్ర సమితి మాజీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్సే. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముద్దుల కూతురు. పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం పదవులు అనుభవించిన కవిత అధిష్టానం ప్రభుత్వం ఏం చేసినా మిన్నకున్నారు. అధికారం పోగానే, పార్టీలోని గ్రూపు రాజకీయాలు, తనకు ప్రాధాన్యం దక్కడం లేదన్న విషయం గుర్తొచ్చింది. దీంతో హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా సొంత పార్టీ నేతలపై విమర్శలు చేశారు. అన్న కేటీఆర్ తీరును తప్పు పట్టారు. దీంతో అధిష్టానం కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో తెలంగాణ జాగృతి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ఆమోదించాలని కోరుతూ చేసిన ప్రసంగంలో బాధతో వెళ్తున్నానని, ప్రజల్లో గెలిచి వస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతానని క్లారిటీ ఇచ్చారు.

### తండ్రి బాటలో..

తండ్రి కేసీఆర్ టీఆర్ఎస్ స్థాపించిన మొదట్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి అప్పటి వరకు బలంగా ఉన్న కాంగ్రెస్, టీడీపీలకు షాక్ ఇచ్చారు. దీంతో కవిత కూడా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి తరఫున అభ్యర్థులను నిలపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సింహం గుర్తుపై తమ అభ్యర్థులను పోటీకి నిలపబోతున్నారు. ఇది జిల్లా, మండల పరిషత్ ఎన్నికలకు కూడా వర్తిస్తుంది. స్వతంత్ర పార్టీ గుర్తు పొందడానికి సమయం లేకపోవడంతో, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తును ఉపయోగించాలని అగ్రనాయకత్వం చర్చలు జరిపి నిర్ణయించింది. ఈ వ్యూహం పార్టీకి క్షేత్రస్థాయిలో గుర్తింపు తెస్తుంది. సింహం చిహ్నం ధైర్యం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. పార్టీకి సరిపోతుంది. మున్సిపల్ ఎన్నికల్లో కొత్త రాష్ట్ర పార్టీలకు ఇలాంటి గుర్తులు పోటీ సాధ్యం చేస్తాయి. ఏఐఎఫ్‌బీతో ఈమేరకు చర్చలు



2లో..

భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా

# ఎదుగుతోంది

## - ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గౌర్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు.తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను



2లో..

సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి..

# రాబందులు, గద్దలను వాలనివ్వను

## - భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సింగరేణి ఆస్తులను కొంతమందికి కట్టబెట్టే ప్లాన్‌తో, కార్మికుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా విషపు రాతలు రాస్తున్నారంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషపు రాతల వల్ల రాష్ట్రానికి, సింగరేణికి నష్టం వాటిల్లుతోందని అన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. సింగరేణిపై అసత్య ప్రచారాల వెనక కుట్ర దాగి ఉందని, సింగరేణి ఆస్తులు కాజేసే ప్లాన్ ఉందని ఆరోపించారు. టెండర్లపై అపోహలు సఅష్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎవరి ప్రయోజనాల కోసం తప్పుడు రాతలు రాస్తున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడతానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాయడాన్ని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచారణ జరిపిస్తానని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

### - సింగరేణిలో 72 వేల మంది ఉద్యోగం

సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు. సింగరేణిలో టెండర్లు, వాటికి సంబంధించిన టెండర్లు కానీ వాటికి సంబంధించిన ఫైళ్లు గానీ తన వద్దకు గానీ రాష్ట్ర ప్రభుత్వం వద్దకు రావని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పారదర్శకంగా సేవలు అందించేందుకు సింగరేణి కాలరీస్

2లో..

# టీ హబ్ పై వెనక్కి తగ్గిన రేవంత్ సర్కార్

## - స్టార్టప్‌ల కేంద్రంగానే ఉంటుందని ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన టీ-హబ్ ప్రాంగణంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించాలనే నిర్ణయంపై తెలంగాణ సర్కార్ వెనక్కి తగ్గింది. స్టార్టప్‌ల కేంద్రంగా, ఆవిష్కరణలకు నిలయంగా ఉన్న ఈ భవనంలో ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల దాని ప్రాధాన్యత దెబ్బతింటుందన్న ఆందోళనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని వివిధ శాఖలకు చెందిన కార్యాలయాలు ప్రస్తుతం ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటికి ఏటా కోట్ల రూపాయల అద్దె చెల్లించాల్సి వస్తోంది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆఫీసులను మార్చాలని

2లో..

# స్వచ్ఛత మన జీవన విధానం కావాలి

## - నగరిలో సీఎం చంద్రబాబు పిలుపు



- కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివఅద్ధి చేస్తానని సీఎం హామీ
- 2029 నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకువస్తానని వెల్లడి
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరిలో సీఎం చంద్రబాబు పర్యటన
- వలసలు నివారించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని స్పష్టీకరణ

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పరిశుభ్రత అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంల కాకుండా, ప్రజలందరి జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లా నగరిలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గన్న ఆయన, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి చివరి శ్వాస వరకు ప్రాంతాభివఅద్ధి కోసం పని చేసిన వ్యక్తి ముద్దుకృష్ణమ అని గుర్తుచేసుకున్నారు. ప్రతీ నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పేదల సేవలో వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛత కోసం రూ.573 కోట్ల వ్యయంతో పలు అభివఅద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా రూ.510 కోట్లతో 110 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మేంట్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పట్టణాల్లో లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను పేరుకుపోయేలా వదిలేసిందని, దానివల్ల భూగర్భ జలాలు, వాయు కాలుష్యం పెరిగిందని విమర్శించారు. ప్రస్తుతం 112 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను

2లో..

కేటీఆర్‌ను నేరస్తుడిగా

# పరిగణించలేదు

- ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలే ప్రసక్తే లేదన్న జూపల్లి
- చట్టబద్ధంగానే విచారణ జరుగుతోందని వ్యాఖ్య
- చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్తేమీ కాదన్న జూపల్లి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజల గోప్యతను తుంగలో తొక్కిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని, తప్పు చేయకపోతే విచారణ అంటే ఎందుకు భయం అని తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. చట్ట ప్రకారం హరీష్ రావు, కేటీఆర్‌లకు నోటీసులు ఇచ్చి ఈ కేసులో సాక్షులుగా విచారణకు పిలిచారని, సాక్షులుగా పిలిస్తే వారు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు




2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసును ప్రభుత్వమే జాప్యం చేస్తుంది

## - బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆగ్రహం



2లో..

# సజ్జలనా.. విజయసాయిరెడ్డినా.?

## - జగన్ తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందా.?

అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కోటరీ రగడ ఇప్పుడు బహిరంగ చర్చకు వచ్చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి జగన్ వెన్నంటే ఉండి, 2019 విజయపథంలో కీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి, జగన్‌కు దూరమయ్యారు. కానీ తాను జగన్ కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సంకేతాలు పంపుతున్నారు. కాకపోతే ప్రస్తుతం ఉన్న సజ్జల కోటరీని బయటకు పంపాలంటున్నారు. దీంతో జగన్ కు ఇప్పుడు కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది.ఒకప్పుడు జగన్ 'ఏ2'గా, పార్టీకి వెన్నెముకగా భావించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు దూరమయ్యారు.

2లో..



నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో

# భారీ అగ్ని ప్రమాదం

- గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగో అంతస్తుకు వ్యాపించిన మంటలు
- రోబో ఫైర్ మిషన్ ద్వారా మంటలు ఆర్పిన సిబ్బంది

2లో..



# టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్

## - ఐసీసీ అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 2026 పురుషుల టీ20 ప్రపంచకప్‌లో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. ఈ మెగా టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తప్పించింది. భారత్‌లో తమ గ్రూప్ మ్యాచ్‌లు ఆడేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) నిరాకరించడంతో, వారి స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం కల్పిస్తూ ఐసీసీ శనివారం అధికారికంగా ప్రకటించింది.



2లో..

# మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం

## - అభ్యర్థుల ఎంపికలో ఇన్‌ఛార్జ్‌లది కీలక పాత్ర అన్న కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ మేరకు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ బాధ్యతలను ఒక సీనియర్ నాయకుడికి అప్పగించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు వీరు నిరంతరం స్థానిక నాయకత్వానికి, కేడర్‌కు అందుబాటులో ఉంటారని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల

2లో..

# పుర పోరులో జాగృతి

జరిగినట్లు తెలిసింది. ఇది జాగృతికి స్వతంత్ర గుర్తు లేకుండా కూడా ఓటర్ల మద్దతు సేకరించే అవకాశం. ఫలితంగా, స్థానిక సమస్యలపై దఅష్టి పెట్టి పార్టీ ప్రభావాన్ని విస్తరించవచ్చు.

**- మారనున్న రాజకీయ సమీకరణాలు..**

మున్సిపల్ ఎన్నికల్లో కవిత పోటీతో రాజకీయాలు మారనున్నాయి. కవిత ప్రతిపక్ష లీడర్‌గా అధికార కాంగ్రెస్‌కన్నా, బీఆర్ఎస్‌నే ఎక్కువగా విమర్శిస్తున్నారు. పదేళ్లలో ఆ పార్టీ చేసిన తప్పులను బయటపెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ కూడా జరిగినట్లు అంగీకరించారు. ఇక ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. పదేళ్లలో అవినీతి వేళ్లూనుకుపోయిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో కవిత ప్రభావం కాంగ్రెస్ పార్టీకన్నా బీఆర్ఎస్‌పైనే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మాజీ బీఆర్ఎస్ నేత కావడం, బీఆర్ఎస్‌లో ఇప్పటికీ కవిత సానుభూతిపరులు ఉన్నారు. తండ్రి కేసీఆర్ కూడా కవితపై ప్రేమ ఉంది. త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కవిత ప్రభావం ఏమేరకు ఉంటుంది, ఏ పార్టీ ఓట్లు చీలుస్తారు అనేది రాబోయే రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

సఅష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గేర్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గేర్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి.. రాబందులు, గద్దలను వాలనివ్వను

సంస్థకు ఒక బోర్డు ఉందని, అందులో సీనియర్ అధికారులు ఉంటారని, వారంతా ఒక స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటారని అని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు సంస్థలో అమలులో ఉన్న విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారని, రాజకీయ జోక్యానికి ఎక్కడా అవకాశం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**- 2018లోనే సైట్ విజిట్ నిబంధన**

సింగరేణి సంస్థ నైనీ బగ్గు బ్లాకు కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్ విజిట్ చేయాలని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టు లో బిడ్డింగ్ చేయడానికి అర్హత కల్పిస్తూ తానేదో కొత్త నిబంధన పెట్టినట్లు ఓ పత్రికలో కథనంలో వచ్చిందని, ఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని కేవలం కొందరు భట్టి విక్రమార్కకు చెందిన వారికి కాంట్రాక్టు అప్పగించడానికే ఇలా చేశారంటూ కట్టు కథనాలను, పిట్ట కథలను అల్లి వార్త ప్రచురించారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సైట్ విజిట్ చేయటం అనేది కేవలం సింగరేణిలో మాత్రమే ఉన్నది, తమ హయాంలో ప్రవేశ పెట్టింది అంత కన్నా కాదని రుజువులతో వివరించారు. 2018, 2021, 2023 లో కోలిండియా అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్ లో, ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏళ్లుగా ఉన్నట్లు, ఆయా కంపెనీలకు సంబంధించిన టెండర్ లేఖలను విలేకరులకు చూపించారు. కోలిండియా కు అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ వారు సింగరేణి సంస్థకు సూచించిన టెండర్ నిబంధనలలో సైట్ విజిట్ జరపడం తప్పనిసరి అని పేర్కొన్నదని సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. ఈ నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపరిచారు అన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న నిబంధన అని, తాము కొత్తగా రూపొందించింది కాదు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**- హరీశ్ రావు ఆరోపణలు సరికాదు**

సింగరేణిలో డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి తెరలేపారన్న మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదని, 2022లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధాన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కాంట్రాక్టల్లోనూ ఈ పద్ధతే అమలులో ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ టెండర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి బావ మరిదికి కట్టబెడుతున్నట్లు ఒక కట్టు కథను ప్రచారం చేస్తున్నారని, వారు పేర్కొన్నట్లుగా సుజన్ రెడ్డి కంపెనీ శోధా కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్. కంపెనీ ఎండి దీప్తి రెడ్డి.ఆమె మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె. ఆమె భర్త, ఆయన అల్లుడే సుజన్ రెడ్డి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

**- ప్రజల ఆస్తులు కాపాడేందుకే రాజకీయాల్లోకి వచ్చా**

సింగరేణి వ్యాప్తంగా పలు కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఐదు ప్రముఖ కాంట్రాక్టర్లు కూడా టీఆర్ఎస్ నేతలకు బంధువులు లేదా సన్నిహితులు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు. హరీశ్ రావుకు కానీ ఇంకా ఎవరికైనా కానీ అనుమానాలు ఉన్నట్లయితే తనను కోరినట్లయితే వివరించేవాడిని అని పేర్కొన్నారు. కేవలం నైనీ బ్లాక్ టెండర్ పైనే కాకుండా 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని రకాల టెండర్లపై కూడా విచారణ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నారని ఆయన రాగానే తాను స్వయంగా ఆయనతో మాట్లాడి విచారణకు ఆదేశించేలా చూస్తానని పేర్కొన్నారు. అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు."సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుంది" అని హెచ్చరించారు."నేను రాజకీయాల్లోకి వచ్చినది ఆస్తులు దోచుకోవడానికి కాదు. ప్రజల ఆస్తులను కాపాడటానికే వచ్చాను. సింగరేణి కార్మికుల చెమటతో ఏర్పడిన ఈ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రాబందులకు అప్పగించను" అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**- సింగరేణిపై గద్దలు వాలకుండా చూస్తాం**

'తాను మండుటెండలో పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి సింగరేణి గనులను సందర్శించానని, సింగరేణి కార్మికుల రక్తం, స్వేదముతో బగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ఇటువంటి బగ్గు సంపద పైన ఎటువంటి రాబందులు, గద్దలు, పెద్దలను వాలకుండా చూడడమే తన కర్తవ్యం'అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బగ్గు ఉత్పత్తిని మరింత పెంచుకోవాల్సిన అవసరం అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో కొత్త బగ్గు గనుల అభివఅద్ధిలో తగిన ప్రయత్నాలు జరగకపోవడం వల్ల భవిష్యత్తులో ఉత్పత్తి, ఆదాయం తగ్గి వేలాది కుటుంబాల ఉపాధి ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని హెచ్చరించారు.ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో మార్పులు, గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యమైన బగ్గు గనులను త్వరగా సొంతం చేసుకుని ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే సింగరేణిని కేవలం బగ్గుకే పరిమితం చేయకుండా క్రిటికల్ మినరల్స్ రంగంలోనూ విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

**- వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలను చూస్తే ఊరుకోను**

వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణిపై తప్పుడు ప్రచారాలు చేయవద్దని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, సింగరేణి మేనేజ్మెంట్ మరియు కార్మికులు పూర్తి కమిట్మెంట్‌తో సంస్థ భవిష్యత్తును కాపాడుతారని స్పష్టం చేశారు. 40 సంవత్సరాలుగా ఉన్నత విలువలతో తాను పనిచేస్తున్నాననీ, తన వ్యక్తిత్వ హననానికి పూనుకున్నారని, అందుకే వాస్తవాలు వివరించానన్నారు. కాబట్టి తనపై రాసిన రాతలు అవాస్తవమని, తిరిగి ప్రజలకు వివరించాలని, లేనట్లయితే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాను 40 సంవత్సరాలుగా కొన్ని ఉన్నత విలువలతో పనిచేస్తున్నానని, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకుంటే చూస్తూ ఊరుకోనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# టీ హబ్ పై వెనక్కి తగ్గిన రేవంత్ సర్కార్

ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ఇందులో భాగంగానే రాయదుర్గంలోని టీ-హబ్ భవనంలో సుమారు 60 వేల చదరపు అడుగుల స్థలాన్ని వాణిజ్య పన్నుల శాఖ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల కోసం కేటాయించాలని అధికారులు భావించారు. అయితే, ఈ ప్రతిపాదనపై పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ నిర్వాహకుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీ హబ్ అంశంపై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించారు. అమెరికా నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్లో మాట్లాడిన సీఎం, టీ-హబ్‌ను కేవలం స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని స్పష్టం చేశారు. ఐటీ , ఇన్నోవేషన్ రంగాలకు కేటాయించిన ఈ ప్రాంగణంలో సాధారణ ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయవద్దని అలాంటి ఆలోచనలు ఉంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో ఉన్న 39 కీలక కార్యాలయాలను గుర్తించిన ప్రభుత్వం వాటిని ఇతర ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు తరలించాలని సూచించింది. ఆర్థిక, రవాణా, రెవెన్యూ, అటవీ వంటి శాఖల కార్యాలయాలను అద్దె భారానికి దూరం చేస్తూనే, టీ-హబ్ వంటి ప్రత్యేక ప్రాంగణాల పవిత్రతను కాపాడాలని సీఎం నిర్ణయించారు. రతన్ టాటా వంటి దిగ్గజాలచే ప్రారంభించబడిన ఈ కేంద్రం ద్వారా ఎన్నో యూనికార్న్ కంపెనీలు పుట్టుకొచ్చేలా చూడాలని అందుకే అక్కడ ప్రతి అంగుళం టెక్నాలజీ అభివృద్ధికి మాత్రమే ఉపయోగపడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# స్వచ్ఛత మన జీవన విధానం కావాలి

పూర్తిగా తొలగించి, వంద శాతం చెత్త సేకరణే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇ-ఆటోలు, ట్రై సైకిళ్లను అందుబాటులోకి తెచ్చామని, వ్యర్థాల నుంచి విద్యుత్ తయారు చేసే యూనిట్లను కూడా విస్తరిస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి చూపిస్తోందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఆడపడుచుల సంక్షేమం కోసం స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ భరోసా ద్వారా ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తూ పేదల ఆర్థిక భద్రతకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. పాఠశాల విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేందుకు ముస్తాబు అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని, ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ఆయన వివరించారు. నేరగాళ్లు రాజకీయాలు చేయడం వల్ల గతంలో రాష్ట్ర భవిష్యత్తు దెబ్బతిన్నదని, ఇప్పుడు మళ్లీ పరిశుభ్రమైన, కాలుష్య రహితమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ప్లాస్టిక్, ఇ-వేస్ట్ సేకరణ కోసం 130 స్వచ్ఛ రథాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని, 2026 మార్చి నాటికి వీటి సంఖ్యను 660కి పెంచుతామని వెల్లడించారు. ఇల్లు మాత్రమే కాదు, మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలందరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కోరారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వర్ణాంధ్రను సాకారం చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# సజ్జలనా.. విజయసాయిరెడ్డినా.?

అయితే తాను జగన్‌కు దూరం కాలేదని, తనను జగన్ నుండి ప్రస్తుతం ఉన్న కోటరీ సభ్యులే దూరం చేశారని ఆయన బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సహా ప్రస్తుతం జగన్ చుట్టూ ఉన్న వారికి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదని, వారు జగన్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించడం పార్టీలో ఉన్న తీవ్ర విభేదాలను సూచిస్తోంది. తనను తిరిగి పార్టీ బాధ్యతల్లోకి తీసుకుంటే కూటమిని విడగొట్టి, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతానని ఆయన చేస్తున్న ప్రకటన వైసీపీ శ్రేణుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.

**- 2019 విజయం వర్సెస్ 2024 ఓటమి**

వైసీపీ క్షేత్రస్థాయి క్యాడర్‌లో విజయసాయిరెడ్డి పట్ల సానుకూలత కనిపిస్తోంది. 2019 ఎన్నికల సమయంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, బూత్ స్థాయి వరకు యంత్రాంగాన్ని నడిపించిన ఘనత విజయసాయిరెడ్డిదేనని మెజారిటీ కార్యకర్తలు నమ్ముతున్నారు. అదే సమయంలో 2024 ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి సజ్జల రామకృష్ణారెడ్డి నేతఅత్వంలోని కోటరీ అనుసరించిన అతి విశ్వాసం, కార్యకర్తలకు నేతలను దూరం చేసిన తీరే కారణమని క్యాడర్ బలంగా విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను జగన్ దఅష్టికి వెళ్లకుండా అడ్డుకున్నారనే అపవాదు సజ్జల కోటరీపై బలంగా పడింది.

**-జగన్ ముందున్న సంకట స్థితిా రెండే దారులు**

ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ఒక కీలకమైన కూడలిలో ఉన్నారు. ఆయన ముందు ప్రధానంగా రెండు మార్గాలు కనిపిస్తున్నాయి: ఒకటి, గడిచిన ఐదేళ్లుగా తన వెన్నంటే ఉండి, పార్టీ విధానాలను నడిపించిన సజ్జల. ప్రస్తుత కోటరీనే నమ్ముకుని ముందుకు సాగడం. రెండు, పాత మిత్రుడిని, వ్యూహకర్తను విశ్వసించి విజయసాయిరెడ్డికి మళ్లీ పగ్గాలు అప్పగించడం. అయితే, జగన్ సాధారణంగా తాను నమ్మిన వారిని వదులుకోవడానికి ఇష్టపడరని, కానీ ఇప్పుడు పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడిన తరుణంలో ఆయన తన పంథాను మార్చుకుంటారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**-పార్టీ సంస్థాగత నిర్మాణం - విశ్వసనీయత ప్రశ్న**

విజయసాయిరెడ్డి ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులతో వ్యక్తిగత సంబంధాలను కలిగి ఉన్నారు. ఆయనను పక్కన పెట్టడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాల్లో పార్టీ పట్టు కోల్పోయిందనే వాదన ఉంది. మరోవైపు, సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని విభాగాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అది కేవలం పాలనాపరమైన సలహాలకే పరిమితమైందని, రాజకీయ వ్యూహాల్లో ఆయన విఫలమయ్యారని పార్టీలోని ఒక వర్గం భావిస్తోంది. ఇప్పుడు విజయసాయిరెడ్డి నేరుగా సవాల్ విసురుతున్నందున జగన్ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.

**- కూటమిని ఎదుర్కోవాలంటే వ్యూహం మారాల్సిందేనా**

ప్రస్తుతం ఏపీలో టీడీపీాజనసేనాబీజేపీ కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. ఇటువంటి బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాలంటే కేవలం సామాజిక సమీకరణాలు మాత్రమే సరిపోవని, రాజకీయంగా చీలికలు తెచ్చే పక్కా వ్యూహాలు అవసరమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఉన్న పాత నెట్‌వర్క్, రాజకీయ చాణక్యం ఇప్పుడు పార్టీకి అవసరమని క్యాడర్ కోరుకుంటోంది. జగన్ తన కోటరీని ప్రక్షాళన చేయకుండా కేవలం ప్రజల్లోకి వెళ్తే ఫలితం ఉండదని, లోపల వ్యవస్థను మార్చాలని కోరుకుంటున్నారు.

**-మార్పు తప్పదా.?**

రాబోయే రోజుల్లో జగన్ కోటరీలో మార్పులు జరిగే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానిస్తే సజ్జల కోటరీ బయటకు పోవాల్సి ఉంటుంది. జగన్ ఇప్పటికీ మౌనంగానే ఉంటూ పరిణామాలు గమనిస్తున్నారు. విజయసాయిరెడ్డి చేస్తున్న ప్రతిపాదన జగన్ హఅదయాన్ని గెలుచుకుంటుందా లేక కోటరీ గోడలకు తగిలి వెనక్కి వస్తుందా అనేది వేచి చూడాలి.

# ఫోన్ ట్యాపింగ్ కేసును ప్రభుత్వమే జాప్యం చేస్తుంది

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ అంశంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ రాజ్యాంగ ఉల్లంఘన అని అన్నారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి ఫోన్ ట్యాపింగ్ డ్రామాకు తెరలేపాయని విమర్శించారు.

ఈ కేసులో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ కుట్రలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌తో నష్టపోయిన వారికి న్యాయం జరగాలంటే ప్రత్యేక దర్యాప్తు బఅందం (సిట్) విచారణ వేగవంతం కావాలని, బాధ్యులపై త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో భారతరత్న కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడారు. కర్పూరీ ఠాకూర్ బీహార్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి అభివఅద్ధి కోసం ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఉచిత విద్య, రిజర్వేషన్లు, రైతు సంక్షేమం వంటి అనేక సంస్కరణలను దశాబ్దాల క్రితమే అమలు చేసిన గొప్ప నాయకుడు అన్నారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం అందించిందని గుర్తుచేశారు.

# కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు

అనుసరించిందంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి జూపల్లి కృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడారు.

**- కేసీఆర్ హయాంలోనే నీచ రాజకీయాలు..**

జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ప్రభుత్వాలను చూశాను. కానీ ఫోన్ ట్యాపింగ్ వంటి నీచమైన రాజకీయాలు కేవలం కేసీఆర్ హయాంలోనే చూశాం. 2021 నుండి తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు వెల్లువెత్తాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, ఈటల రాజేందర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వంటి వారిపై నిఘా పెట్టారని వారు గతంలోనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యేలు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. పోలీసులు, ఇంటెలిజెన్స్ వంటి వ్యవస్థలనే సొంత పార్టీ బీఆర్ఎస్ నేతలను, ప్రతిపక్ష పార్టీ నేతలేను, వ్యాపారవేత్తలను బ్లాక్ మెయిల్ చేయడానికి వాడుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి, ప్రొఫెసర్ కోదండరాం వంటి వారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మీ రాజకీయ విలువలు ఏమయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కక్ష సాధింపులకు దిగలేదు. ఒకవేళ అదే మా ఉద్దేశమైతే మిమ్మల్ని ఎప్పుడో జైలుకు పంపేవాళ్లం. కానీ మేం చట్టాన్ని గౌరవిస్తున్నాం. కేవలం సాక్షిగా సమాచారం అడిగేందుకు సీఆర్పీసీ 160 నోటీసు ఇస్తేనే ఇంతలా భయపడిపోవాలా' అని జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు.

**-కేటీఆర్, హరీష్ రావులేకు ఎందుకంత ఆందోళన..**

సాక్షిగా సిట్ విచారణేకు పిలిస్తే, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు అంతలా ఆందోళన చెందుతున్నారని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గతంలో ఏ విచారణకైనా సిద్ధం అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో సంబంధం లేకపోతే, నిర్దోషులైతే భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అత్యంత దుర్మార్గం. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లో తొంగిచూడటం ఏ సంస్కృతిని సూచిస్తుందో బీఆర్ఎస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో సిట్ దర్యాప్తులో తేలాల్సి ఉందని, నిజాలు బయటకు రావడం ఖాయమని చెప్పారు. రాజకీయ నాయకులు చట్టానికి అతీతులు కాదని, తప్పు చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా శిక్ష అనుభవించాల్సిందేనని జూపల్లి కృష్ణారావు అన్నారు.

ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారిని కూడా సాక్షులుగా సిట్ అధికారులు పిలుస్తున్నారని, కేవలం బీఆర్ఎస్ నేతలనే టార్గెట్ చేశారని అనడం సరికాదన్నారు. చట్టబద్ధ సంస్థలపై బురద జల్లే ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు చేసిన వారు ఏ పార్టీ వారైనా శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. తెలంగాణ మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, అవినీతి, కేసీఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని ఛిన్నభిన్నం చేసిన బీఆర్ఎస్ నేతలను ప్రజలు ఎప్పుడో విస్మరించారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్, హరీష్ రావు తమపై పడ్డ బట్ట కాల్చి ఇతరుల మీద వేసే పనులు మానుకోవాలని, చట్టప్రకారం విచారణకు హాజరై అధికారుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని హితవు పలికారు.

# టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్

భారత్‌లో తమ జట్టుకు భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బీసీబీ కొంతకాలంగా ఐసీసీని కోరుతోంది. ఐపీఎల్ 2026 నుంచి బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీజ్ చేసిన నేపథ్యంలో ఈ ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే, బీసీబీ అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించింది.గత మూడు వారాలుగా ఈ విషయంపై బీసీబీతో పలు దఫాలుగా చర్చలు జరిపినట్లు ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. స్వతంత్ర నిపుణులతో భద్రతా పరిస్థితులపై అంచనా వేయించామని, బంగ్లాదేశ్ జట్టుకు భారత్‌లో ఎలాంటి ముప్పు లేదని తేలిందని స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం టోర్నీకి సమయం దగ్గర పడుతుండటంతో వేదిక మార్పు సాధ్యం కాదని తేల్చి చెప్పింది. భారత్‌లో ఆడే విషయంపై తమ నిర్ణయాన్ని చెప్పేందుకు బీసీబీకి ఐసీసీ 24 గంటల గడువు ఇచ్చింది. అయితే, ఆ గడువులోగా బీసీబీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో, నిబంధనల ప్రకారం టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను తప్పించి, అర్హత పరంగా తర్వాత స్థానంలో ఉన్న స్కాట్లాండ్ జట్టును ఎంపిక చేసినట్లు ఐసీసీ వివరించింది. బంగ్లాదేశ్ స్థానంలో గ్రూప్-సి లోకి స్కాట్లాండ్ ప్రవేశించింది. ఈ గ్రూపులో ఇంగ్లండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో స్కాట్లాండ్ తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో 14వ స్థానంలో ఉన్న స్కాట్లాండ్, క్వాలిఫికేషన్ కోల్పోయిన జట్లలో అగ్రస్థానంలో ఉంది.

# మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం

వ్యూహాలను రూపొందించడం ఇన్‌ఛార్జ్‌ల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఇన్‌ఛార్జ్‌లది కీలక పాత్ర అని ఆయన తెలిపారు. స్థానిక నాయకత్వంతో చర్చించి, అందరినీ సమన్వయపరిచి గెలుపు గుర్రాలకు సంబంధించిన నివేదికను పార్టీ అధిష్ఠానానికి వారు సమర్పిస్తారని అన్నారు. పార్టీ ప్రచార కార్యక్రమాలను ఇన్‌ఛార్జ్‌లు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిశీలన, కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ దుకాణంలో మంటలు చెలరేగి నాలుగో అంతస్తు వరకు వ్యాపించాయి. ప్రమాదం మొదట గ్రౌండ్ ఫ్లోర్‌లో సంభవించి, ఆపై నాలుగు అంతస్తులకు విస్తరించింది. రోబో ఫైర్ మిషన్ ద్వారా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించేందుకు సిబ్బంది సాహసోపేతమైన చర్యలు చేసారు. భవనంలోని నాలుగో అంతస్తు వరకు మంటలు వ్యాపించడంతో, కిటికీలు, గ్రిల్స్‌ను తొలగించి లోపలి వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ఆటంకాలు ఎదురయ్యాయి. మొదటగా రోబోను పంపి బాధితులు ఎక్కడ ఉన్నారో కనిపెట్టేందుకు ప్రయత్నించారు. అదఅష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఈ భారీ ప్రమాదం వల్ల కోట్ల రూపాయల విలువైన ఫర్నీచర్, ముడి సరుకులు అగ్నికి ఆహుతయ్యాయి. ఫర్నీచర్ దుకాణం కావడంతో అక్కడ ఉన్న పాలిష్ కెమికల్స్, కలప కారణంగా మంటలు అదుపులోకి రావడం కష్టమైంది. భవనం ఇరుకైన గల్లీలో ఉండటంతో భారీ క్రేన్లు, పెద్ద ఫైర్ ఇంజన్లు లోపలికి వెళ్లేందుకు వీలు లేకపోయింది. దీంతో సిబ్బంది పైపులను సుదూరం నుంచి లాగి మంటలను ఆర్పివేయాల్సి వచ్చింది. డీఆర్ఎఫ్ బఅందాలు కూడా ఘటనా స్థలానికి చేరుకుని కూలిపోయే స్థితిలో ఉన్న భవన భాగాలను పరిశీలిస్తున్నాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి విచారణ తర్వాతే కారణాలు తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు. రద్దీగా ఉండే నాంపల్లి ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడంతో అబిడ్స్ - నాంపల్లి మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ బాధితులకు అవసరమైన సాయం అందిస్తున్నారు.

## మైనర్ పిల్లలు వాహన డ్రైవింగ్ చట్ట విరుద్ధం

**- తల్లిదండ్రులకు రవాణా శాఖ అధికారులు వెల్లడి**



**నరసరావుపేట** నరసరావుపేట పట్టణంలో మైనర్ డ్రైవింగ్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీఓ సంజీవరావు కుమార్, ఆర్టీవో శివ నాగేశ్వరరావు, ఎం. వంశీకృష్ణ, పి. పవన్ కుమార్ పాల్గొన్నారు. ఎంవిఐ మనిషా మాట్లాడుతూ,మైనర్ వయస్సులో వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది ప్రాణాలకు ప్రమాదకరమని తెలిపారు. వాహన షాపుల యజమానులు మైనర్‌లకు వాహనాలు విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిఘా ఉంచి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడపాక కు భౌతిక రసాయన శాస్త్రం లో ప్రధమ బహుమతి డిఈఓ విజయ

### దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మెదక్ జిల్లాకు మూడు బహుమతులు విద్యాశాఖ అధికారి విజయ



మెదక్ (ప్రశ్న న్యూస్) దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన వివరాలకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారినీ విజయ మాట్లాడుతూ ఈనెల 19 నుండి 23 వరకు సంగారెడ్డి జిల్లాలోని గాడియమ్ స్కూల్ కొల్లూరులో నిర్వహించిన దక్షిణ భారతస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా నుండి పాల్గొనిన టీచర్ ఎగ్జిబిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడపాక భౌతిక రసాయనశాస్త్ర .ఉపాధ్యాయులు వెంకటరమణ మొదటి స్థానం పొందడం జరిగిందని గీత స్కూల్ తూప్రాన్ విద్యార్థిని మహతి మూడవ స్థానం, సిద్ధార్థ రూరల్ హై స్కూల్ విద్యార్థి అక్షయ్ నాలుగో స్థానం లో నిలవగా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా బహుమతులను పొందడం గర్వించదగ్గ విషయంగా కొని ఆడారు. విజేతలను కలెక్టర్ రాహుల్ అదనపు కలెక్టర్ నగేష్ అభినందించారని తెలిపారు.

## పేద విద్యార్థులకు దక్కల్సిన మెడికల్ విద్యను దూరం చేసే కుట్ర

### ప్రైవేట్ మెడికల్ కాలేజీల పై రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి

### బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్




ఓయూ (ప్రశ్న న్యూస్) ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ టీఏఎఫ్ఆర్సిని అడ్డం పెట్టుకోని ఎ కేటగిరి కన్వీనర్ సీట్ల ఫీజు కేవలం 60 వేల రూపాయలు ఉన్న ఫీజును ఏకంగా 9-15 లక్షల వరకు పెంచే కుట్రలు చేస్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలు బిసి,ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు దక్కల్సిన మెడికల్ విద్యను దూరం చేసే కుట్ర పనుతున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలా యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీని పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ మెడికల్ కాలేజిలా మాఫియాను అరికట్టాలని అదేవిధంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో కనీసపు అర్హతలు లేని ఫేక్ ప్రొఫెసర్లతో టీచింగ్ చెప్పిస్తూ, మౌలిక వసతులు, ల్యాబ్స్ వసతి లేకుండ నడిస్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజిలా యాజమాన్యాల పైన చట్ట పరమైన చర్యలు తీసుకొని యధావిధిగా పాత ఫీజు ప్రకారం అనగా అరవై వేల రూపాయల ఫీజును కొనసాగించి పేద విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బొల్లెపల్లి స్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన అనులకూలమైన నిర్ణయం తీసుకోకుండ కేవలం ప్రైవేట్ మెడికల్ కాలేజీలా యాజమాన్యల మెప్పు కోసం పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున్న పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని బొల్లెపల్లి స్వామి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేష్, శ్రవణ్, విగ్నేష్, వికాస్,శివ, రాజ్ కుమార్,పవన్, సుభాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీబీ జీరామ్ జీ ను (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ) పేరును రద్దు చేయాలి

### ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాసిం వలి

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేసి, అంశాన్ని వివరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుకేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును (వీబీ జీరామ్ జీ ) కొనసాగించడం తగ్గదని, వెంటనే ఈ పేరును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో భాగంగా వారిని కలిసి , శనివారం రోజున పలు అంశాలు వివరించిన ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఖాసీం వలి గారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేదల కూలీల కడుపులు కొట్టేందుకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు ప్రవేశపెట్టిందని, దీన్ని తుంగలోకి తొక్కేందుకు కుట్ర పండుతుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందించాలని, పని దినాలు సంఖ్యను పెంచాలని, కూలీలకు మౌలిక వసతులు కల్పించకుండా, చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం వెంటనే ఈ పేరును రద్దు చేయాలని లేకపోతే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ యాదవ్, పెద్దమరివీడు ముస్తఫా,ముల్లా ఓసమ, శేషాద్రి, మాభాష ,రఫిక్, అజయ్ ,భాస్కర్ విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షులు బసిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు రూరల్, జనవరి 24 : ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా, మార్గమధ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట (వి) జానంపేట సమీపంలోని జాతీయ రహదారి?44 పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆయన భార్య రాధ (36), కుమార్తె లక్ష్మీదుర్గ (8) అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత విషాదకరం.బిఈ ప్రమాదంలో బనవాసి బసిరెడ్డి మరియు ఆయన కుమారుడికి స్వల్ప గాయాలు కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారు బనవాసి గ్రామంలోని తమ నివాసానికి చేరుకున్నారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ బనవాసి గ్రామానికి చేరుకొని బనవాసి బసిరెడ్డి గారిని, ఆయన కుమారుడిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి విషాద ఘటనను కుటుంబం ధైర్యంగా ఎదుర్కొని, ఈ కఠిన సమయంలో దేవుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# 'ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను ప్రారంభించిన కాంగ్రెస్

**హైదరాబాద్, జనవరి 24:** కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌రేగా)ను నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలపై నిరసనగా, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) శనివారం మూడు రోజుల పాటు సాగే 'ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను ప్రారంభించింది. ఈ యాత్ర చార్మినార్ నుంచి పురానాపుల్ వరకు సాగగా, అదే రోజున యాకుత్‌పురాలోని సింగరేణి కాలనీ నుంచి సంతోష్‌నగర్ ఎక్స్‌రోడ్స్ వరకు మరో దశలో పాదయాత్ర నిర్వహించారు. ఈ ప్రచారం, ఉపాధి హక్కును కాపాడేందుకు మరియు ఎంజీఎన్‌రేగా యొక్క మూల ఆత్మను దెబ్బతీసే మార్పులను ప్రతిఘటించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ పీసీసీ అధ్యక్షుడు మరియు మాజీ ఎంపీ శ్రీ వి. హనుమంతరావు పాల్గొని, స్థానిక ఉద్యమానికి బలమైన మద్దతు తెలిపారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా నేతృత్వంలో సాగుతున్న ఈ యాత్రను వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జీలు? రాజేష్ కుమార్ పులిపాటి (బహదూర్‌పురా), బి. నాగేశ్ (చంద్రాయణగుట్ట), మొహమ్మద్ ముజీబుల్లా షరీఫ్ (చార్మినార్), షేక్ అక్బర్ (మలక్‌పేట్), మరియు కె. రవి రాజ్ (యాకుత్‌పురా)?సక్రియంగా సమన్వయం చేస్తున్నారు. మూడు రోజుల పాటు ఈ ర్యాలీ నగరంలోని చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, చంద్రాయణగుట్ట, మలక్‌పేట్ అనే ఐదు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగి, జనవరి 26న ముగుస్తుంది. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హనుమంతరావు మాట్లాడుతూ, "మోదీ ప్రభుత్వం ఎంజీఎన్‌రేగా ఆత్మను నాశనం చేయాలని చూస్తోంది. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధిని డిమాండ్ చేసే చట్టబద్ధ హక్కును కేంద్రం నియంత్రించే ఉపకారంగా మార్చుతోంది. ఇది ప్రజాస్వామ్యంలో అంగీకరించలేం" అని అన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ కొత్త విధానంలో వేతన భద్రత లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. "మునుపు కుటుంబాలు కనీస వేతనాలపై ఆధారపడుతూ ఏడాది పొడవునా పని




కోరగలిగేవి. ఇప్పుడు యాదృచ్ఛిక వేతన నిర్ణయాలు, పంటకాలంలో పనిలేకపోవడంతో గ్రామీణ కార్మికులు తక్కువ జీతాలున్న, అస్థిరమైన ఉద్యోగాల్లోకి నెట్టబడుతున్నారు" అని అన్నారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా గడ్డిపాత స్థాయి పాలనపై ప్రభావాన్ని హెచ్చరించారు. "గ్రామ పంచాయతీల ద్వారా వికేంద్రీకృతంగా అమలైనదే ఎంజీఎన్‌రేగా బలం. నేడు ఆ అధికారాలు తీసేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. స్థానిక కార్మికులను హక్కులు, ప్రతినిధిత్వం లేని చౌక కూలీలుగా మార్చుతున్నారు" అని తెలిపారు. అతను ఇంకా మాట్లాడుతూ, "వేతన వ్యయాల్లో 40 శాతం భారం రాష్ట్ర ప్రభుత్వాలపై మోపడం అమలును నిరుత్సాహపరుస్తుంది. ఇది పేదలపై, ముఖ్యంగా ఎంజీఎన్‌రేగా మీద ఆధారపడే మహిళలు మరియు ఎస్సీ/ఎస్టీ కుటుంబాలపై నేరుగా చేసిన దాడి" అని అన్నారు. గ్రామీణ భారతానికి 'జీవనాధారం'గా ఎంజీఎన్‌రేగా ను పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు, పథకం మద్దతుగా తీర్మానం కూడా చేశారు. గత రెండు దశాబ్దాల్లో ఈ పథకం ద్వారా 180 కోట్లకు పైగా మానవ-రోజుల ఉపాధి, దాదాపు 10 కోట్ల ప్రజా ఆస్తులు సృష్టించబడ్డాయని, స్థానిక ప్రణాళికల ద్వారా గ్రామ పంచాయతీలను శక్తివంతం చేసిందని వారు తెలిపారు. "కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఎంజీఎన్‌రేగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభంగా నిలిచింది. ఇప్పుడు అది ముప్పులో ఉంది; మనం చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర హైదరాబాద్ దశలో పార్టీ కేడర్లు, కార్యకర్తలు, పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్లకార్డులు, నినాదాలు, ప్రసంగాల ద్వారా ఎంజీఎన్‌రేగా అసలు నిర్మాణాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, గ్రామీణ ఉపాధి కార్యక్రమాల కేంద్రీకరణ మరియు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హెచ్చరించారు. ఈ నిరసనలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోట్ల శ్రీనివాస్, మాజీ పీసీసీ కార్యదర్శి భీమ్ అర్జున్ రెడ్డి, కె. రవిరాజ్, మామిడి కృష్ణ కుమార్, అల్లం భాస్కర్, మల్లికార్జున్, అబ్దుల్ ఖదీర్, యూసుఫ్ దానిష్, మహమ్మద్ అబ్దుల్ ఘనీ, మొహమ్మద్ ముస్తఫా, సయ్యద్ దిలావర్ హుస్సేన్, అరుణ్ ఠాకూర్, శంకర్ నాయక్, శ్రీనివాస్ వాల్మీకి, రంగ శ్రీకాంత్ గౌడ్, అలేవాలు, ఇందివేలు మరియు శేషు యాదవ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో జాతీయ బాలికా దినోత్సవం



**పిడుగురాళ్ల** పిడుగురాళ్ల పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాల్యవివాహాలు, బాలికలు, మహిళలు అక్రమ రవాణా, లైంగిక వేధింపుల్లో వ్యతిరేకించాల్సిన పద్ధతుల గురించి వారు వివరించారు. తీసుకోవాల్సిన పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ నాగమణి, వై శ్రీదేవి, పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ వనజ, పాఠశాల ఉపాధ్యాయులు, కిషోర్ బాలికలు, అంగన్వాడీ కార్యకర్త శాంతమ్మ పాల్గొన్నారు.

## నాంపల్లిలో ఫర్నిచర్ షాపులో అగ్ని ప్రమాదం

### - ఆ భవనంలో తల్లి, ఇద్దరు పిల్లలు ?....

**హైదరాబాద్** హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఓ ఫర్నిచర్ షాపులో అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల కలిగిన భవనంలోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ షాపులో మంటలో చెలరేగాయి. స్థానికుల సమాచార మేరకు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. మంటల్లో తల్లి, ఇద్దరు పిల్లలు చిక్కుకున్నట్టు సమాచారం. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన భవనంలోకి రోబోను పంపి అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆ భవనంలో తల్లి, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు సమాచారం. పోలీసులు, హైడ్రా, విపత్తు, జిహెచ్ఎంసి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. భవనం చుట్టూ పొగ అలుముకోవడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

## నగరిలో టిడిపి చేసింది శూన్యం : మాజీ ఎంఎల్ఏ రోజా




**తిరుపతి** నగరిలో టిడిపి ఎంఎల్ఎ గాలి భాను ప్రకాశ్ చేసింది శూన్యమని వైసిపి నేత, మాజీ ఎంఎల్ఎ రోజా విమర్శించారు. నగరిలో చంద్రబాబు పర్యటిస్తుండడంతో ఆమె మీడియాతో మాట్లాడారు. కల్యాణమండపం, సబ్ స్టేషన్, పాలిటెక్నిక్ కాలేజీ, పార్కు, షాదీ మహల్ అన్నీ తామే కట్టామన్నారు. పేదవారికి ఇళ్లతో సహా తామే ఇచ్చామని, చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి టెక్స్‌టైల్ పార్క్ పెడతామని టిడిపి నేతలు చెబుతున్నారని, సిఎం చంద్రబాబు నాయుడు అబద్ధాలు వినలేక ప్రజలు పారిపోయారని, నగరి నియోజకవర్గానికి ఉపయోగపడేది టిడిపి చెప్పినదాంట్లో ఒక్కటి లేదన్నారు. నగరి టిడిపికి కంచుకోట అని, సూపర్ సిక్స్ ప్రకటిస్తే అసాధ్యం అన్నారని, సూపర్ సిక్స్‌లను సూపర్ హిట్‌గా అమలు చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పెన్షన్లు, తల్లికి వందనం సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఐదేళ్లలో ఎపిని నంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రాంచందర్ రావు

**హైదరాబాద్** ;ఇటీవల గత కొంతకాలం గా కొంత మంది షిరిడీ సాయిబాబా పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మరియు శ్రీ సాయిబాబా భక్తులను కించ పరుస్తూ, దుర్భాషలాడిన విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలోని శిరిడీ సాయి భక్త సంఘాల వారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గౌరవనీయులు ఎన్ రాంచందర్ రావు దృష్టికి తీసుక వచ్చారు. వాటిని పరిశీలించిన పిమ్మట అధ్యక్షులు అత్యంత ఆశ్చర్యానికి గురి అయినారు. త మంది షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలన్నిటిని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు . ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు బీజేపీ పార్టీ విధానాలకు పూర్తి వ్యతిరేకం అని వారు స్పష్టం చేశారు. బిజెపి పార్టీ సమాజంలో ఐక్యతని, మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా పనిచేస్తుంది కానీ, వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను ఎప్పటికీ సమర్థించదు అన్నారు.కొంత మంది చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతమైన వ్యాఖ్యలుగా బిజెపి పార్టీ భావిస్తుంది అని కోట్లాది మంది షిరిడీ సాయిబాబా భక్తుల మానో భావాలను కించపరిచే విధంగా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ సూచన చేస్తూ సోషల్ మీడియా మాధ్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ఇకపై భవిష్యత్తులో బిజెపి పార్టీలో ఉన్న వారు ఎవరూ భక్తుల హృదయాలను గాయ పరిచే ఇటువంటి వ్యాఖ్యలను చేసి సమాజంలో వివాదలకు తావు ఇవ్వరు అని శ్రీ ఎన్ రా?ంచందర్ రావు గారు శ్రీ షిరిడీ సాయి భక్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా భక్తులందరి తరపున తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ రాంచందర్ రావు కి కృతజ్ఞతలు మరియు అభినందనలు షిరిడి సాయి భక్త సమాజాలు తెలిపాయి. ఈ సందర్భంగా అధ్యక్షుల వారికి శ్రీ సాయిబాబా ప్రసాదాన్ని అందచేసి శాలువతో సత్కరించారు.

## చింతలచేను చిన్నారి కిడ్నాప్ కేసు ఛేదన

### - సురక్షితంగా ఉన్నచిన్నారి - ఆరుగురు నిందితుల అరెస్ట్




**తిరుపతి,** తిరుపతి నగరం చింతలచేను ప్రాంతంలో సంచలనం సృష్టించిన చిన్నారి కిడ్నాప్ కేసును తిరుపతి జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ ఘటనలో కిడ్నాప్ అయిన ఒక సంవత్సరం మూడు నెలల వయస్సు గల చిన్నారి జయశ్రీని సురక్షితంగా స్వాధీనం చేసుకొని, ఈ నేరానికి పాల్పడిన ఆరుగురు నిందితులను తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా విడదంబట్టు ప్రాంతంలో అరెస్టు చేశారు. ఈనెల 21వ తేదీన చింతలచేను ప్రాంతంలో ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారి జయశ్రీ అపహరణకు గురైంది. ఈ ఘటనపై చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న జిల్లా పోలీస్ అధికారులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణను ముమ్మరం చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లు, సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మారియమ్మ, కందన్ ఏ మురుగన్ భార్యాభర్తలతో పాటు మరికొందరు ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్లు గుర్తించారు. నిందితుల కదలికలను నిరంతరం ట్రాక్ చేస్తూ ప్రత్యేక బృందాలు తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా విడదంబట్టు పట్టణానికి చేరుకొని, ఈ కేసులో సంబంధం ఉన్న మొత్తం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు చిన్నారిని రైలులో కాట్పాడి నుంచి ఈరోడ్ వరకు తీసుకెళ్లి భిక్షాటన చేయించినట్లు, అనంతరం చిన్నారిని విక్రయించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి జయశ్రీని సురక్షితంగా స్వాధీనం చేసుకున్న పోలీసులు, కిడ్నాపర్లతో పాటు చిన్నారిని కొనుగోలు చేసిన కుటుంబాన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.25,271 నగదు మరియు టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అరెస్టు అయిన నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అదనపు ఎస్పీ మీడియా సమావేశంలో వెల్లడించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలను ఒంటరిగా వదలరాదని, అపరిచితులను నమ్మి అప్పగించవద్దని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి కమీషన్ ఏజెంట్ల మద్దతు:మిర్యాలశ్రీను



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) గత ఐదు రోజులుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీనం పై రిలే నిరాహారదీక్ష చేపట్టిన విషయం తెలిసిందే!నిన్న శనివారం కార్ఖనలో ఉన్న దీక్ష శిబిరానికి అన్ని వర్గాల ప్రజలు,కుల పెద్దలు, రాజకీయ నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ఉన్న సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి,ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్ దీక్ష శిబిరంలో ఎమ్మెల్యే తో కాసేపు ముచ్చటించారు. నిజానికి ఏడు దశాబ్దాలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నప్పటికి పాలకులు,అధికారులు పట్టించుకోవడం వల్ల స్థానిక ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మిర్యల శ్రీనివాస్. అదిగాక తాను కంటోన్మెంట్ పౌరున్నీ,ఓటర్నీ అంటూ,గత కొన్నేళ్లుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రెండవ తరగతి ప్రజలుగా జీవిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఏదేమైనా కంటోన్మెంట్ నియోజకవర్గానికి డైనమిక్ ఎమ్మెల్యే రావడం,అలాగే గతంలో ఎవ్వరూ ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదని కొనియాడుతూ మీరు చేపట్టిన "రిలే నిరాహారదీక్ష"కు మా సపోర్ట్ పూల్ గా ఉంటుందన్నారు. మిర్యాల శ్రీనివాస్ తన మనసులో మాట ఎమ్మెల్యే తో పంచుకున్నారు. తనకు ఇష్టమైన దైవం "వినాయకుడు"ఆ నామం మీలో ఉంది కాబట్టి మీకెప్పుడు "విజయమే"సిద్ధిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మరో విషయం ఏమిటంటే రేపు "మేర్జ్"ప్రక్రియ సఫలీకృతం అవుతే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రజలు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని జీవితాంతం మార్చిపోరన్నారు.

# బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బేటీ బచావో –బేటీ పడావో, బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాల వృక్ష శాస్త్ర విభాగం జాతీయ కార్యశాల కరపత్రం ఆవిష్కరణ




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జి.జి. కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జనవరి 28వ తేదీన నిర్వహించు "అకాడమిక్ రైటింగ్" అనే అంశంపై ఒకరోజు జాతీయ కార్యశాల కరపత్రంను శనివారం ప్రిన్సిపల్ డా. పి. రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్.రంగరత్నం, కార్యశాల కన్వీనర్ డా. ఉమాకిరణ్ తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ నహీదబేగం, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డా.రాజేష్, పి.ఆర్.ఓ డా.దండు స్వామి, కామర్స్, బి.బి.ఏ అధిపతులు డా.వినయ్ కుమార్, డా.రంజిత, డా.ముత్తెన్న, డా.చంద్రశేఖర్, రమేష్ గౌడ్, రాహుల్, రామకృష్ణ, పూర్ణచందర్ రావు,బాలమణి, డా. టి.చంద్రశేఖర్, గోపాల్, నరేశ్ కుమార్, గంగాధర్, కార్యాలయ సిబ్బంది ఏఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులు 158 నమోదు




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగముగా గడిచిన వారం రోజులలో వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 158 కేసుల నమోదు చేయడం జరిగింది. విరినందర్నీ సంబంధిత కోర్టులలో హాజరుపరచగా ఈ 158 మందికి కోర్టు లో హాజరు పరచగా వీరికి రూ: 14,50,000/- జరిమానా విధించడం జరిగింది,ఇందులో 13 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలియజేశారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరని ప్రజలు ఈ విషయాలు గమనించవలసిందిగా కోరారు

## జీవకోటి మనుగడకు జీవనాధారం సూర్య భగవానుడే

# రథసప్తమి సందర్భంగా ప్రత్యేకం



మాఘ మాసం శుక్ల పక్ష సప్తమి తిథి రోజున రథసప్తమి పండుగను జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. రథసప్తమి పండగను సూర్యభగవానుని జన్మదినన్నాని పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగ. రథ సప్తమి నుండే సూర్య భగవానుడు ఉత్తరార్ధ గోళం వైపు పరివర్తనం చెందుతాడు. ఈ పరివర్తనాన్ని ఉత్తరాయణం అంటారు.

### రథ సప్తమిని విశిష్టత

భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్యభగవానుడే. ఈ కారణంగానే భానుడిని కనిపించే దైవంగా భావిస్తారు.

హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యాధనకు ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా భక్తులు సూర్య జయంతి రోజుగా మాఘ మాస శుక్ల పక్షం సప్తమి తిథి నాడు ఈ పర్వదినాన్ని జరుపుకుంటారు. దీన్నే రథ సప్తమి అని అంటారు. సూర్యుడు ఏడు గుర్రాల రథంపై దక్షిణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం సాగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అది ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. మాఘ సప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణిస్తారు.

### ఏడు గుర్రాల ప్రత్యేకత

సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు. ఈ ఏడు గుర్రాలను వేదఛందస్సులు అని అంటారు. గాయత్రి, త్రిష్టుప్, జగతి అనుష్టుప్, పంక్తి, బృహతి, ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథంపై భానుడు స్వారీ చేస్తాడు. మేషం నుంచి మీనం వరకు ఉన్న పన్నెండు రాశుల్లో ప్రయాణిస్తారు. ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్యరథానికి ఏడాది సమయం పడుతుంది. సూర్యజయంతి అంటే సూర్యుడి పుట్టినరోజు కాదు, రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈ రోజు నుంచి మొదలవుతుంది.

### ద్వాదశ రాశులలో సంచారం

విశ్వం ఒక వృత్తంలా భావిస్తే దానికి 360 డిగ్రీలు ఉంటాయని గణితశాస్త్రం చెబుతోంది. సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున సంచరిస్తూ 360 రోజులలో ఈ వృత్తాన్ని పూర్తిచేస్తాడు. అంటే ఒక సంవత్సరం. అందుకే జ్యోతిష్కులు ఈ సృష్టి చక్రాన్ని 12 రాశులుగా విభజించి, ఒక్కొక్క రాశిని 30 డిగ్రీలుగా విభజించారు. సూర్యుడు ఒక్కొక్క రాశిలో సంచరించే కాలాన్ని ఒక మాసంగా పరిగణించారు. మనకు కనిపించే సూర్యుడు ఒక్కడే అయినా, విశ్వంలో ఇంకా 11 మంది సూర్యులు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. కానీ మన భారతీయులు వేదకాలంలోనే ఈ ద్వాదశ ఆదిత్యులను కనుగొన్నారు. వారే మిత్ర, రవి, సూర్య, భగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత, అర్క, భాస్కరులు. వీరే ద్వాదశమాసాలకూ ఆధిదేవతలు. వీటి కారణంగానే 12 రాశులు ఏర్పడ్డాయి. సూర్యుడు ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క రాశిలో సంచరిస్తాడు.

### ఉత్తర దిశలో ప్రయాణం

మాఘమాసంలో అర్క నామంతో సంచరిస్తాడు. మాఘ అంటే పాపం లేనిది అని అర్థం. పుణ్యాన్ని ప్రసాదించే మాసం కాబట్టి ఈ మాసాన్ని మాఘమాసం అన్నారు. నిజానికి ఉత్తరాయణం మకర సంక్రాంతితో ఆరంభమైనా, రథసప్తమి నుంచే ఉత్తరాయణస్ఫూర్తి పూర్తిగా గోచరిస్తుంది. దక్షిణాయణం నుంచి విముక్తుడైన భాస్కరుడు ఈ రోజు నుంచే ఉత్తర దిక్కుగా ప్రకాశిస్తాడు. కాబట్టి రథసప్తమిని సూర్యగ్రహణతుల్యంగా భావించి, పితృ, దేవరుషి తర్పణాలను ఇవ్వాలనే నియమాన్ని నిర్ణయించారు.

### శత్రు బాధలు తొలగిపోవడానికి

సౌర కుటుంబంలో అన్ని ప్రాణులకు సూర్యుడే ఆత్మ. కాబట్టి సూర్యోపాసన చేస్తే రుణ, రోగ, శత్రుబాధలు నశిస్తాయి. మన మంత్రపుష్పాలలో ఒకటిగా పేర్కొనే 'యోపం పుష్పం వేదా' పుష్పవాన్ ప్రజావాన్, పశుమాన్ భవతి' అనే వాక్యాలు దీనికి సంబంధించినవే. సూర్యారాధన చేసేవాడు పుష్పవంతుడు, సంతానవంతుడు, పశుసంపద సమృద్ధివంతుడు అవుతాడు. సూర్యకాంతిలోని కిరణాల ప్రభావం వల్లే శరీరానికి సహజసిద్ధంగా విటమిన్ 'డి' లభిస్తుంది. సూర్యకిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం, సంధ్యావందనం, సూర్యనమస్కారాలు, అర్ఘ్యప్రధానం మొదలైన ప్రక్రియల్ని ప్రవేశపెట్టింది.



రథసప్తమి శుభాకాంక్షలతో
రవికుమార్ సంతోజు

# ప్రత్యేక సదరం శిబిరం ఏర్పాటు

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలి

## కలెక్టర్ తో కలిసి జిల్లా జడ్జి భరతలక్ష్మి

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పూర్తి స్థాయిలో లబ్ది చేకూరేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చొరవతో డీఆర్డీఏ, సెర్ప్, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం సదరం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జిల్లా జడ్జి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, దివ్యాంగులైన తమ పిల్లలకు సదరం సర్టిఫికెట్లు, ఆసరా పెన్షన్లను ఇప్పించాలని పలువురు తనను కలిసి కోరడం జరిగిందన్నారు. దీంతో సంబంధిత అధికారులను సంప్రదించి, జిల్లా కలెక్టర్ తోడ్పాటుతో ఈ ప్రత్యేక సదరం శిబిరాన్ని ఏర్పాటు చేయించామని తెలిపారు. దివ్యాంగులైన పిల్లలు వారికి ఏం కావాలి అన్నది అడగలేని పరిస్థితిలో ఉంటారని, వారి అవసరాలను సంబంధిత అధికారులే గుర్తించి సహకారం అందించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వారు పూర్తి స్థాయిలో లబ్ది పొందేలా చొర చూపాల్సిన గురుతర బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. భవిత కేంద్రాలలో కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ప్రతి వారం సదరం శిబిరం నిర్వహిస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తారని, అర్హులైన వారికి పెన్షన్ అందిస్తారని, ఈ విషయాన్ని తోటి వారికి తెలియజేయాలని దివ్యాంగుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు వర్తింపజేయకపోతే, సరైన విధంగా సేవలు అందించకపోతే జిల్లా అధికారులకు తెలుపాలని, సరైన స్పందన రాకపోతే జిల్లా న్యాయసేవా సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఈ శిబిరాలలో సదరం సర్టిఫికెట్లు ఇప్పించిన అనంతరం, అర్హులైన వారికి త్వరితగతిన ఆసరా పెన్షన్లు మంజూరయ్యేలా జిల్లా యంత్రాంగం తరఫున చొరవ చూపుతామని అన్నారు. ఈ మేరకు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం తగిన సదుపాయాలతో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కేంద్రాలలో సాధారణ పిల్లలతో ప్రత్యేక అవసరాలు కలిగిన



బాలలు మమేకమై వైకల్యం బారి నుండి క్రమక్రమంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భవిత కేంద్రాలలో పిల్లలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు అందుబాటులో ఉంచుతూ, వారికి అవసరమైన స్పీచ్ థెరపి, ఫిజియోథెరపి వంటివి అందించాలని రిసోర్స్ పర్సన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా

# నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కలెక్టరేట్ లోని వీ.సీ హాల్ లో నోడల్ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందస్తుగానే సిద్ధమై ఉండాలని, అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కాగా పాటించాలని, ఏ దశలోనూ అలసత్వానికి తావివ్వకూడదని అన్నారు.

ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పని




చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**




మంథని ( ప్రశ్న న్యూస్) సిఐటియు జిల్లా కమిటీ సమావేశం పెద్దపల్లి శాంతినగర్ ఆఫీసులో జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, 2025 విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని తదితర 18 డిమాండ్లతో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయి, అందులో భాగంగా ఈ సమ్మె ప్రచారాన్ని జిల్లాలోని అన్ని రంగాల కార్మికులకు ఉద్యోగులకు విస్తృతంగా తీసుకెళ్లాలని, కరపత్రాల ద్వారా, బుక్లెట్స్ అమ్మడం ద్వారా, గ్రూప్ మీటింగ్స్, జనరల్ బాడీ లు, సభలు, గేట్ మీటింగ్స్, పట్టణ, మండల, పారిశ్రామిక కేంద్రాల్లో ర్యాలీల ద్వారా విస్తృతంగా క్యాంపెయిన్ నిర్వహించాలని, తద్వారా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె పెద్దపల్లిలో జిల్లాలో జయప్రదంగా జరగడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, నాయకులు జి, జ్యోతి, ఎన్, బిక్షపతి, ఎస్, రవీందర్, ఎం, రామాచారి, తాండ్ర అంజయ్య, డి, కొమరయ్య, బూడిద గణేష్, మేదరి సారయ్య, గీట్ల లక్ష్మారెడ్డి, శివ కుమార్, మాతంగి రాజమల్లు, ఇ,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# బాలికల అభివృద్ధితోనే ప్రగతిశీల తెలంగాణ

- ఆడబిడ్డల సాధికారతే దేశ భవిష్యత్తు
- ఆడబిడ్డలందరికీ జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,
  మల్కాపూర్ గ్రామ పూర్వ సర్పంచ్ : కోరెపు నరేష్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోరెపు నరేష్ ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల సాధికారతే ప్రగతిశీలమైన, సమగ్ర తెలంగాణ నిర్మాణానికి అలాగే దేశ భవిష్యత్తుకు కీలకం అని పేర్కొన్నారు. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, భద్రత, ఆరోగ్యం, సమాన అవకాశాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి నాయకత్వం వహించేలా అవకాశాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని నరేష్ తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్--2047కు అనుగుణంగా, ప్రతి బాలిక తన సంపూర్ణ సామర్థ్యాన్ని సాకారం చేసుకొని రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో అర్థవంతమైన పాత్ర పోషించే భవిష్యత్తు దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# విద్య - భద్రత - సాధికారతే బాలికల హక్కు

- బాలికల ఆత్మవిశ్వాసమే ప్రగతిశీల సమాజానికి నాంది
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు : ఐల శివరాం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐల శివరాం ఆడబిడ్డలందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడబిడ్డల సాధికారతే సమాజ ప్రగతికి బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. బాలికలకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, భద్రతతో పాటు సమాన అవకాశాలు అందించినప్పుడే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో ఎదిగి అన్ని రంగాల్లో ముందుండేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపైనా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్--2047 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతి ఆడబిడ్డ తన ప్రతిభను పూర్తిస్థాయిలో వెలికితీయగల భవిష్యత్తు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఐల శివరాం తెలిపారు.

# ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

- తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 తో బాలికల సాధికారత
- అనంతపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు,
  సామాజిక కార్యకర్త : నాయిని లక్ష్మారెడ్డి



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సామాజిక కార్యకర్త నాయిని లక్ష్మారెడ్డి ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడబిడ్డల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలాధారమని అన్నారు. బాలికలకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, భద్రతతో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే రాష్ట్రం సమగ్రంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో ఎదిగి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానికే కాకుండా సమాజానికీ ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతి ఆడబిడ్డ తన ప్రతిభను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని నాయిని లక్ష్మారెడ్డి తెలిపారు.

# వేములవాడలో కార్మిక సంఘ భవనానికి భూమి పూజ

- భవన నిర్మాణానికి నిధులు మంజూరు
- ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు - ఘన సన్మానం
- కార్మికుల పలు సమస్యలపై వినతి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి
- కడారి రాములు





వేములవాడ (ప్రశ్న న్యూస్) ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో కార్మికుల భవన నిర్మాణ భూమి పూజ, కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని గుమ్మి పుల్లయ్య భవన్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనానికి భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసినందుకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు హర్షం వ్యక్తం చేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం వేములవాడ 2వ బైపాస్‌లో ఉన్న కూరగాయల మార్కెట్ షాపుల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, బాత్రూం సౌకర్యాలు కల్పించాలని, వాహనాల రాకపోకల వల్ల దుమ్ము-దూళి కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ ఏఐటీయూసీ అనుబంధ కూరగాయల విక్రయదారుల సంఘం నాయకురాలు కోకపల్లి శాంత ఆధ్వర్యంలో విక్రయదారులు విజ్ఞాపన పత్రం సమర్పించారు. అలాగే దుంద్రపల్లి రవీందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. గత రెండు నెలల పెండింగ్ వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, మినిమం వేజెస్ ప్రకారం రూ.26 వేల వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నెలనెలా జీతాలు చెల్లించాలని, కార్మికులను రెగ్యులర్ చేసి అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్, అజ్జ వేణు, ఎల్ల దేవరాజు, గాజుల పోశెట్టి, వడ్డేపెల్లి లక్ష్మన్, కే.వి. అనసూర్య, క్రాంతి, ఆంజనేయులు, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో

# 9 వ వార్డు అభివృద్ధి దిశగా పని చేస్తా

- ఒకసారి ఆశీర్వదించి
- అవకాశం కల్పించండి
- 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి
- మైలారం రాము విజ్ఞప్తి





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున తాను సిద్ధంగా ఉన్నట్లు వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ పూర్వ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మైలారం రాము వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో, వారి నాయకత్వంలో 9వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. వేములవాడ పట్టణాభివృద్ధిలో భాగస్వామిగా నిలవాలనే ఉద్దేశంతో ప్రజల ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని, 9వ వార్డు ప్రజలను ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# "కదిలిన కంటోన్మెంట్ జనం"

# ఎమ్మెల్యే కి సంఘీభావం

- రిలే నిరహార దీక్షకు రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ సంఘీభావం
- సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఎమ్మెల్యే కి పూల్ సపోర్ట్
- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ హమాలీ సంఘం ప్రతినిధులు సైతం విలీనంపై పోరు బాట తప్పదంటున్నారు
- కార్ఖనా మైనారిటీ పెద్దలు మేర్జ్ పై ఉక్కుపాదం మోపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి మద్దతు పలికారు
- చాపకింద నీరులా విస్తరిస్తోంది, విలీనం అంశం.

8 వార్డుల ప్రజలు ఏకమైతున్న తరుణం






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఏడు దశాబ్దాలుగా నయవంచనకు గురౌతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రజలు. డెభ్బై ఏళ్ల క్రితం కంటోన్మెంట్ బోర్డు జనాభా వెయ్యిలల్లో ఉండేది. ప్రస్తుతం ఎన్నికల అధికారులు లెక్కల ప్రకారం రెండు లక్షల యాభై ఆరు వేల మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం ? కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మాత్రం జనాభా ఐదు లక్షల మంది నివసిస్తున్నట్లు గణాంకాలు చేబుతున్నాయి. వీరికి మౌళిక సదుపాయాలు కల్పనలో బోర్డు అధికారులు పూర్తి స్థాయిలో విఫలమైయ్యారు. అసలు విషయం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం ఉండదు. కేంద్ర రక్షణ శాఖకు చెందిన ఆర్మీ అధికారులు పరిపాలన అందిస్తున్నారు. కేంద్రం నుంచి నిధులు రావు, అభివృద్ధి ఎంతకు జరగదు. గమ్మత్తంగా ఈ మధ్య రక్షణ శాఖ గత ఆరేళ్ల నుంచి ఎన్నికలు జరపకుండా తాస్కరం చేస్తుంది. మరో విషయం ఏమిటంటే నామినేటెడ్ వ్యవస్థతో పరిపాలన అందిస్తూ సమస్యకు దారితీస్తున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్ల ఆర్మీ, బోర్డు అధికారులకు పట్టవు. గత నాలుగు నెలల క్రితం కేంద్రం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు "దివాలా"తీసే పరిస్థితిలో ఉన్నప్పుడు "11"కోట్లు ఇచ్చి ఆదుకుంది. అదే తరహాలో మొన్న సాధరణ బోర్డు సమావేశంలో సైతం కేంద్రం నుంచి మరో ఇరవై లేదా పదిహేను కోట్ల రూపాయలు"గ్రాంట్" రూపంలో రాబోతుందని అధికారులు తెలపడం గమనార్హం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ "విలీనం"అంశం పై "రిలే నిరాహారదీక్ష"కార్యక్రమం చేపట్టారు. గడుస్తున్న ఐదు రోజుల నుంచి వివిధ వర్గాల నుంచి భారీ స్థాయిలో స్పందన వస్తోన్న నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ తన దూకుడు మరింత పెంచారు. ప్రతి రోజూ ఎనిమిది వార్డుల్లో ఉన్న వివిధ కాలనీ ప్రతి నిధులు,మత పెద్దలు, రాజకీయ నాయకులు, గాయకులు,వ్యాపారస్తులు భారీగా తరలివచ్చి




ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇదే తరహాలో దీక్ష కొనసాగుతే"విలీనం" ప్రక్రియ ఎంతో దూరంలో ఉండదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన" కోసం చేసిన ఉద్యమం నీడలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్ఖన అంబేద్కర్ విగ్రహం వద్ద "రిలే నిరాహారదీక్ష "ప్రాంగణంలో కన్పిస్తున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ఇదే ధోరణి తో ప్రజలు ఏకమై నడుం బిగిస్తే కేంద్రం తల దించాల్సిందే !లోకల్ మున్సిపల్ బాడీలో బోర్డును "మేర్జ్"చేయాల్సిందే.

"5 వ రోజు రిలే నిరాహారదీక్ష":

కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో గత నాలుగు రోజులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేస్తున్న రిలే నిరహార దీక్షకు ఈరోజు 5 వ రోజున రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావాన్ని తెలియజేసి ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ విలీనం అంశాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ఏఐసీసీ ముఖ్యులు రాహుల్ గాంధీ తో చర్చించి,పార్లమెంటులో ప్రస్తావించి,కంటోన్మెంట్ ప్రజల డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తన దీక్షకు సంఘీభావం తెలిపి విలీనం అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తా అని కంటోన్మెంట్ ప్రజలకు హామీ ఇచ్చిన అనీల్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు నేతృత్వంలో అందరూ స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన "రిలే నిరాహారదీక్ష" విజయవంతం కావాలని ఆకాంక్షించారు సోమ దేవేందర్ రెడ్డి. అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసిస్తున్న ప్రజలనే కాదు వర్తకులను కూడా బోర్డు అధికారులు గాలికి వదిలేశారని, పన్నులు సైతం లక్షల్లో వసూలు



చేస్తున్న దాని పై ఉన్న చిత్తశుద్ధి, మౌళిక సదుపాయాల కల్పనలో లేదన్నారు. బోయిన్ పల్లి మార్కెట్ లో కోట్లల్లో పన్నులు వసూళ్లు అవుతున్నప్పటికి కంటోన్మెంట్ బోర్డు నుంచి ఎటువంటి సహాయ సహకారం లభించిడం లేదన్నారు. అదే మున్సిపల్ పరిధిలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఉంటే పరిస్థితి వేరే లా ఉంటుంది. అందుకనే ఎమ్మెల్యే శ్రీ గణేష్ "విలీనం"అంశాన్ని తన భుజస్కంధాలపై ఎత్తుకున్నారు. బోయిన్ పల్లి మార్కెట్ నుంచి పూర్తి స్థాయిలో ఎమ్మెల్యే కి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సభ్యులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్,బద్రినాథ్ యాదవ్, వికాస్ మంచు నాయకులు సంకీ రవింధర్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదిరి వన్,భాస్కర్,శాంసన్ రాజు, సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్,టి ఎమ్మార్పీఎస్ నేత ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఇటుక గోపి, బాల్ రాజ్ యాదవ్,రాజేష్ యాదవ్,అడ్వొకేట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన అనుపమ 'లాక్‌డౌన్'..

**– రిలీజ్ డేట్ ఫిక్స్!**

మలయాళ నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ థ్రిల్లర్ 'లాక్‌డౌన్' ఎట్టకేలకు విడుదల తేదీని ప్రకటించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం గతేడాదే విడుదల కావాల్సి ఉన్నా, తమిళనాడులో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు మరియు కొన్ని సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ సినిమా కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. 'ప్రతి నిరీక్షణ వెనుక ఒక బలమైన కారణం ఉంటుంది' అనే సందేశంతో ఈ నెల 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అనుపమ 'అనిత' అనే మధ్యతరగతి యువతిగా పవర్?ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనుంది. కరోనా లాక్‌డౌన్ కాలంలో సామాన్యులు ఎదుర్కొన్న చేదు అనుభవాలు, ముఖ్యంగా ఒక యువతి ఒంటరిగా క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కొంది అనే యదార్థ గాథ ఆధారంగా ఈ సినిమాను మలిచారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలను పెంచగా, నాయికా ప్రాధాన్యత ఉన్న ఈ చిత్రం అనుపమ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆ వీరుణ్ని నేనే..

'కమిటీ కుర్రోళ్లు'తో అభిరుచి గల నిర్మాతగా కితాబులందుకున్న నిహారిక కొణిదెల నిర్మాతగా చేస్తున్న మలి ప్రయత్నం 'రాకాస'. సంగీత్ శోభన్ హీరోగా మానసశర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదల కానున్నది. శుక్రవారం గ్లింప్స్?ని విడుదల చేశారు. 'యుగయుగాలుగా ప్రతీ కథలో ఓ సమస్య. ఆ సమస్యను ఛేదించేందుకు ఓ వీరుడు పుడతాడు.దతనెవరో తెలిసేలోపే నిశ్శబ్దంగా పని ముగిస్తాడు. ఈ కథలో ఆ వీరుడ్ని నేనే..' అంటూ గ్లింప్స్ మొదలైంది. అయితే.. ఒక్కసారిగా అది కామెడీ, సెటైరికల్ టర్న్ తీసుకున్నది. సంగీత్‌శోభన్ తన కామెడీ టైమింగ్‌తో మరోసారి అందర్నీ నవ్వించాడు. నయన్ సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనుదీప్ దేవ్, నిర్మాతలు: కొణిదెల నిహారిక, ఉమేష్‌కుమార్ బన్సాల్.



## చెవిలో పుష్పాలు పెట్టకండి



దర్శకత్వంతో పాటు నటనలో కూడా రాణిస్తున్నారు తరుణ్‌భాస్కర్. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఏఆర్ సజీవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. హాస్య ప్రధానంగా గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించారు. శుక్రవారం చిత్ర ట్రైలర్‌ను అగ్ర హీరో విజయ్ దేవరకొండ ఆవిష్కరించారు. కోనసీమ నేపథ్యంలో సాగే ఈ కథలో ఓంకార్ నాయుడు పాత్రలో చక్కటి కామెడీ పండించారు తరుణ్‌భాస్కర్. 'కలకత్తాలో చేపలని జలపుష్పాలు అంటారు. మీ పుష్పాలు నా చెవిలో పెట్టకండి' అంటూ గోదావరి యాసలో ఆయన చెప్పిన సంభాషణలు హైలైట్‌గా నిలిచాయి. తరుణ్‌భాస్కర్–ఈషా రెబ్బా మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సంగీతం: జైక్రిష్?, నిర్మాణ సంస్థ: యస్? ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్, రచన–దర్శకత్వం: ఏ.ఆర్.సజీవ్.

# కిక్ బాక్సింగ్ నేర్చుకున్నా!

**వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన 'కానిస్టేబుల్ కనకం' వెబ్‌సిరీస్ రెండు సీజన్స్‌లో ప్రేక్షకుల్ని అలరించింది. తాజాగా ఈ సిరీస్ మూడోభాగం 'కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3 కాల్ ఘూట్' సినిమాగా థియేటర్స్‌లో విడుదలకానుంది. అలాగే రెండు సీజన్స్‌ను కలిపి థియేటర్స్‌లో విడుదల చేయబోతున్నారు. 'కాల్ ఘూట్ చాప్టర్–3' గ్లింప్స్‌ని ఇటీవల ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ..ఈ సిరీస్ తనకెంతో సంతృప్తినిచ్చిందని, చాప్టర్–3కోసం కిక్ బాక్సింగ్ నేర్చుకున్నానని, అనూహ్య మలుపులతో మూడోభాగం థ్రిల్‌ని పంచుతుందని చెప్పింది. కాల్‌ఘూట్ చాప్టర్–3 విభిన్నమైన కథాంశమని దర్శకుడు ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.**



## అంతా మంచే జరిగింది!



తన సినీ కెరీర్‌లో గత ఏడాది ఎంతో ప్రత్యేకమని, విభిన్న భాషల్లో పనిచేయడం వల్ల ఎన్నో కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం దక్కిందని ఆనందం వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామ హిందీ 'కాక్‌టెయిల్–2'లో నటిస్తున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భిన్న భాషల్లో వైవిధ్యభరితమైన పాత్రల్లో కనిపించడంతో నటిగా మరింత పరిణితి చెందానని రష్మిక మందన్న చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'గత ఏడాది అన్నీ కలిసొచ్చాయి. సినిమాల పరంగా ఎందరో కొత్త వ్యక్తుల్ని కలుసుకోవడంతో పాటు వారి నుంచి ఫిల్మ్‌మేకింగ్‌కు సంబంధించిన గొప్ప విషయాల్ని నేర్చుకున్నా. ఎంత ఎదిగినా ఒదిగే ఉండాలని, మన మూలాల్ని మర్చిపోకూడదని అర్థం చేసుకున్నా. అన్నింటికంటే ముఖ్యంగా జయాపజయాలతో సంబంధం లేకుండా మనదైన వ్యక్తిత్వం, అంకితభావంతో ముందుకుసాగాలని నిర్ణయించుకున్నా' అని చెప్పింది రష్మిక మందన్న. 'కాక్‌టెయిల్–2' గురించి మాట్లాడుతూ.. ఈ సినిమాలో తన పాత్ర ఫుల్ ఎనర్జిటిక్‌గా ఉంటుందని, ఇప్పటివరకూ ఈ తరహా పాత్ర చేయలేదని తెలిపింది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'మైసా', హిందీలో 'కాక్ టెయిల్–2' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## మహేష్--రాజమౌళి 'వారణాసి'పై బిగ్ బజ్.. క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించి సందడి చేయనున్న సూపర్ స్టార్




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకీ రెట్టింపవుతున్నాయి. గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, టైమ్ ట్రావెల్, సోషియో ఫాంటసీ వంటి విభిన్న జోనర్స్‌ను మేళవించి ఇప్పటివరకు ఇండియన్ సినిమా చూడని సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ వీడియో, మహేష్ బాబు ఫస్ట్ లుక్‌కు వచ్చిన అనూహ్య స్పందనతో ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా ఆసక్తిని రేకెత్తించింది. అప్పటి నుంచి 'వారణాసి'కి సంబంధించిన ఏ చిన్న అప్‌డేట్ వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించిన ఓ కీలక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అత్యంత భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో 'వారణాసి'ని రూపొందిస్తున్నట్లు ఇప్పటికే నిర్మాతలు స్పష్టం చేశారు. ఇది కేవలం తెలుగు సినిమాకే కాదు, మొత్తం ఇండియన్ సినీ పరిశ్రమలోనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలవనుంది. షూటింగ్ కోసం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు పలు అల్యూమినియం ఫ్యాక్టరీలలో భారీ సెట్లు నిర్మించారు. అలాగే కోకాపేట ప్రాంతంలో భారీ ఖర్చుతో ప్రత్యేకంగా వారణాసి సెట్‌ను రూపొందించారు. ప్రస్తుతం ఇదే సెట్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం.

గత కొన్ని రోజులుగా కోకాపేట వారణాసి సెట్‌లో మహేష్ బాబు పాల్గొనే ఓ భారీ యాక్షన్ సీన్ షూటింగ్ జరుగుతోందని టాక్ వినిపిస్తోంది. ఇది సినిమాలో హైలైట్‌గా నిలిచే హై వోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్ అని చెబుతున్నారు. అంతేకాదు, ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలోని ఓ ప్రత్యేక సెట్లో ఇంటర్వెల్ బ్లాక్‌ను చిత్రీకరించినట్లు సమాచారం. ఈ సన్నివేశాల్లో మహేష్ బాబు క్లీన్ షేవ్డ్ లుక్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. రాజమౌళి సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు అంటే కేవలం ఫైట్లు మాత్రమే కాకుండా, ఎమోషన్, కథా బలం కలగలిపి ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించేలా డిజైన్ చేస్తారని తెలిసిందే. 'వారణాసి'లో కూడా ఇలాంటి పవర్‌ఫుల్ యాక్షన్ బ్లాక్స్ ఎన్నో ఉండబోతున్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాలో మహేష్ బాబును రాజమౌళి ఇప్పటివరకు చూడని విధంగా ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో ప్రజెంట్ చేయనున్నారని సమాచారం.

ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌లో మహేష్ బాబు 'రుద్ర' అనే పాత్రలో కనిపించి అందరినీ సర్ప్రైజ్ చేశారు. అదే సమయంలో కథలో భాగంగా కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన రాముడి పాత్రలో దర్శనమిస్తారని కూడా స్పష్టత వచ్చింది. ఈ రెండు విభిన్న షేడ్స్‌లో మహేష్ బాబు నటన ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనుందనే అంచనాలు ఉన్నాయి.

# సేవాభావంతో రైతులకు మెరుగైన సేవలు అందించాలి

- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్
- సెస్ నూతన సంవత్సరం - 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని సెస్ సేవాసధన్‌లో కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ (సెస్)నూతన సంవత్సరం -2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే సెస్ ప్రధాన ధ్యేయమని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ, సేవాభావంతో అందరితో కలిసిమెలిసి సెస్ సిబ్బంది పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ప్రశాంత్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ రామస్వామి, లచ్చయ్య, లైన్మెన్లు, విలేజ్ అసిస్టెంట్లు, యూడీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు
- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- వేములవాడ లో " అరైవ్ - అలైవ్ - అలెర్ట్",రన్ ఫర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం
- ఆకట్టుకున్న 2కె వాకథాన్ విద్యార్థుల ప్రదర్శన





వేములవాడ (ప్రశ్న న్యూస్) జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో "అరైవ్.. అలైవ్.. అలెర్ట్ - రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కె వాకథాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడమే వాహనదారుల సామాజిక బాధ్యత అని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. నో హెల్మెట్ - నో పెట్రోల్ కార్యక్రమాన్ని అభినందించారు.అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్లతోనే పెద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమని తెలిపారు. విద్యార్థులు చేసిన రోడ్ సేఫ్టీ అవగాహన డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకుంది. చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్టు కాంప్లెక్స్ మైదానం వరకు 2కే వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లహరి

- వేములవాడ పట్టణాభివృద్ధికి మహిళా కాంగ్రెస్ సంపూర్ణ సహకారం
- మహిళా కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు : తోట లహరి



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్ కుమార్ ను వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనలో సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. వేములవాడ పట్టణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలనకు మహిళా కాంగ్రెస్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆమె తెలిపారు.

# ప్రతీ కుటుంబానికి ఆడపిల్ల ఒక గిఫ్ట్ లాంటిది

- బాలికల హక్కులను పరిరక్షించాలి
- ఉజ్వల తోబాలికల అభ్యున్నతికి కృషి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఆడపిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరం గా ఉంటుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు.జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా...మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.శనివారం గురుకుల పాఠశాల బాలికలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ..బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తు.. ఉజ్వల అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఆడపిల్ల లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. అలాగే "బేటీ బచావో - డిజిటల్ హటావో" అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమనిపేర్కొన్నారు.

సమాజం లో మహిళల కు, ఆడపిల్ల లకి గొప్ప హోదా ఉండాలన్నారు

మన జిల్లా లో అమ్మాయిలకె చదువు మీద ఎక్కువ ఆసక్తి ఉందని... ఇలాగే తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారుఒక్క చదువులోనే కాక... క్రీడల్లో, చీజజ, సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వామ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యయులు దోహద పడాలన్నారువారికి సరైన నైపుణ్యాలను అందిస్తే.. ఆకాశమే హద్దు గా వారి భవిష్యత్ సాగుతుందన్నారుసమాజంలో మహిళలు, ఆడపిల్ల ల మీద ఉండే సాంఘిక వివక్ష ను అరికట్టి... వారిప్రాధాన్యత గురించి అవగాహన పెంచడానికి అందరూ కృషి చేయాలన్నారు డి డబ్ల్యూ ఓ హేమ భార్గవి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ఇంటి నుంచే ఆన్?లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని తెలంగాణ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలికలు మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసి

ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండలం రెడ్డి పల్లె గ్రామంలో ఉన్న పిహెచ్సి ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు.ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారనీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే భవిష్యత్తు.

ఐదో వార్డులో విస్తృత ప్రచారం చేసిన బోయిని.

బోయిని నారాయణ వైపే ఓటర్ల మొగ్గు.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి దీజ్పీ అభ్యర్థి బోయిని నారాయణనే 5 వ వార్డు కౌన్సిలర్ గా ఎంచుకోండి. మంథని మున్సిపాలిటీ 5 వ వార్డు పరిధిలో గల శ్రీరామ్ నగర్ లో భారతీయ జనతా పార్టీ బిజెపి ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బోయిని నారాయణని ఆదరించి ఒక్కసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతూ బిజెపి మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటి ముందస్తు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మంథని మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కొండపాక సత్య ప్రకాష్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థ లో డబ్బుకు కాదు, అభివృద్ధికి ఓటు.వేయాలని , ప్రజలకు పనిచేసే వ్యక్తికి ఓటు. వేయడం ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని" స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి బోయిన నారాయణ అని రోడ్లు, డ్రైనేజ్, నీరు, పారిశుద్ధ్యం ఇతర సమస్యలపై వార్డు లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిసినవాడే మీ నిజమైన కౌన్సిలర్ అని అన్నారుస్వార్థానికి కాదు -- సేవ తెలిసిన నారాయణ కే ఓటు"వేసి గెలిపించాలని ప్రజలను కోరారు 5 వ వార్డు భవిష్యత్తు మీ ఓటు తోనే ముడిపడి ఉందన్నారు. ఒక్క రోజు లాభం కోసం కాదు, ఐదేళ్ల అభివృద్ధి కోసం మీ అమూల్యమైన ఓటు బిజెపి పార్టీ అభ్యర్థి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బోయిని నారాయణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్ నారమళ్ళ కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శిలు సామల అశోక్ ఎడ్ల సాగర్ ఉడ్నాల శ్రీనివాస్ దూడపాక రోజా తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

- సంపత్ వైద్యచికిత్సకు రూ.2 లక్షల ఎల్.ఓ.సి.అందజేత
- ఎమ్మెల్యే సత్యం మానవీయత అభినందనీయం
- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్
- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ ప్రత్యేక చొరవతో ఎల్ఓసి అందజేత



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామానికి చెందిన పెంతల సంపత్ అనే వ్యక్తి గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సలో భాగంగా శస్త్రచికిత్స అవసరం ఏర్పడడంతో సంపత్ కుటుంబసభ్యుల పక్షాన నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ అనుముల భాస్కర్, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంను కలిసి సంపత్ కుటుంబ నేపథ్యాన్ని వివరించగా, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల విలువగల ఎల్.ఓ.సీ. (లెటర్ ఆఫ్ క్రెడిట్)ప్రొసీడింగ్ కాపీని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,"ఆరోగ్యమే ముఖ్యమైన సంపద. పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకూడదు. అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా చూడటం ప్రజాప్రతినిధుల బాధ్యత. సంపత్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.అనంతరం సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ,"గ్రామానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడన్న సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ను కలిశాను. వారు వెంటనే స్పందించి రూ.2 లక్షల ఎల్.ఓ.సీ. మంజూరు చేయడం అభినందనీయం. ఇది వారి మానవీయతకు నిదర్శనం. సంపత్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సత్యం కు బాధిత కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని పేర్కొన్నారు.ఈ సహాయానికి కృతజ్ఞతగా సంపత్ కుటుంబసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికలకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.శనివారం నర్సాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో, తాహాసిల్దార్ , ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మునిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఏం పి డి ఓ...సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేషన్ బరిలో మనుబోతుల సాయి దీప్తి

కార్పొరేటర్ గా

అవకాశం ఇవ్వాలని దరఖాస్తు



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) యువత రాజకీయాల్లోకి రావాలన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లో వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 56వ డివిజన్ నుండి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని విద్యావంతురాలు మనుబోతుల సాయి దీప్తి దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇస్తే రాబోయే ఎన్నికల్లో పార్టీ పెద్దల ఆశిస్సుల భారీ మెజారిటీతో గెలిచి డివిజన్ లో ఉన్న అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు గుర్తు చేసిన సాయి దీప్తి 56వ డివిజన్ టికెట్ కేటాయించాలని కోరారు.

# రోహింగ్యాల అడ్డాగా మారిన హైదరాబాద్ నగరం

- లక్ష మందికి పైగా రోహింగ్యాలు నగరంలో పాగా వేసిన అనుమానాలు
- రోహింగ్యాల అరాచకాలపై చర్యలేవి.?
- అక్రమార్కుల సహకారంతో గుర్తింపు కార్డులు పొంది స్థానికులుగా చలామణి
- సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ పోలీసులకు సవాలుగా మారిన రోహింగ్యాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహానగరం రోహింగ్యాల అడ్డాగా మారిపోయిందా. నగరంలో రోహింగ్యాలు ఎంత మంది ఉన్నారనే ప్రశ్నకు ఎవరి దగ్గరా సరైన సమాధానం లేదు. చాలా మంది రోహింగ్యాలు అక్రమంగా స్థానిక గుర్తింపు కార్డులు పొంది మనలో కలిసిపోవడమే దీనికి కారణం. పైగా తామే లోకల్ అంటు కాలర్ ఎగిరేసి చెప్పుకోవడం గమనార్హం. అయితే ఒక అడుగు ముందుకేసి కొంతమంది రోహింగ్యాలు నేరాలకు పాల్పడుతున్న అరాచకాలు సృష్టిస్తుండడం వల్ల వీరితో జాతీయ భద్రతనే ప్రమాధంలో పడుతోంది. బంగ్లాదేశ్, మయన్మార్ నుండి పదుల సంఖ్యలో ప్రారంభమైన రోహింగ్యాల వలసలు క్రమంగా వందలు, వేలల్లో వచ్చి హైదరాబాద్ పాతబస్తీలో పాగా వేసినట్లు సమాచారం. అక్రమ చోరబాట్లతో నగరంలో వీరు పాగా వేసిన పాత నగరంలోని కొన్ని ప్రాంతాల్లో అరాచకం రాజ్యమేలుతుండడం గమనార్హం. ఎక్కడి నుండో వచ్చిన రోహింగ్యాలకు ఇక్కడ గుర్తింపు కార్డులు ఉన్నాయంటే వారు ఎంతలా హైదరాబాద్ నగరంలో పాతుకుపోయారో గమనించవచ్చు. నిజానికి వీరంతా అక్రమంగా వచ్చినవారే. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి అక్రమంగా వచ్చిన వలసదారులు హైదరాబాద్?లోని బాలాపూర్, బహదుర్‌పురా, ఫలక్‌నుమా, చింతల్‌బస్తీ వంటి ప్రాంతాల్లో పాగా వేశారు. భారత ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, అస్సాం మీదుగా రైలు లేదా బస్సుల్లో ప్రయాణించి ఇక్కడికి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం పాత నగరంలో దాదాపు 1200 కుటుంబాలకు పైగా ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతుండగా అనధికారిక లెక్కల ప్రకారం దాదాపు 40వేలకు పైగా రోహింగ్యా కుటుంబాలు ఇక్కడ అక్రమంగా ఉంటున్నాయనే విశ్వసనీయ సమాచారం. అంటే దాదాపు లక్ష మందికి పైగా పాతబస్తీలో పాగా వేసినట్లు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. రాచకొండ కమిషనరేట్ (మల్కాజిగిరి) పరిధిలో 5,000 రోహింగ్యాలు, 10,000 పైనే బంగ్లాదేశీయులు ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా పాతబస్తీలోని చాంద్రాయణ గుట్ట, బాలాపూర్, ఆషామాబాద్, కాలా పత్తర్, ఫలక్ నుమా, బార్కాస్, షాహిన్ నగర్ వంటి ప్రాంతాల్లో వీళ్లు అధికంగా ఉన్నారు. మన దేశానికి చెందిన వారైతే ఎక్కువ డబ్బులకు పనిచేస్తారు. కానీ వీళ్లు ఎంత ఇస్తే అంత తీసుకుంటారు. తక్కువ కూలికి వస్తుండడంతో పలు రకాల పనుల కోసం వీరిని పిలిపిస్తున్నారు. ఇలా పనిచేస్తున్న వారిలో స్లీపర్స్ సెల్స్ కూడా ఉన్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

మొత్తానికి ఏదో రకంగా హైదరాబాద్ చేరుకున్న రోహింగ్యాలు స్థానికుల సహకారంతో తప్పుడు జనన ధ్రువపత్రాలు, ఆధార్, పాన్ కార్డులు తీసుకొని వాటి ఆధారంగా పాస్ పోర్టులు కూడా పొందుతున్నారు. ఇక ఇలాంటి గుర్తింపు కార్డులు వచ్చిన తర్వాత వారు అరాచకలకు శ్రీకారం చుట్టారు. ఈ గుర్తింపుల ఆధారంగా విదేశాలకు వెళ్లడం, డ్రగ్స్ రవాణా, వ్యభిచారం, రౌడీ గ్యాంగ్ లలో చేరడం వంటి నేరాలకు పాల్పడుతు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ పోలీసులకు సవాలుగా మారారు. ఈ రోహింగ్యాలలో కొంత మందికి యు ఎన్ సి ఎచ్ ఆర్ అధికారికంగా శరణార్థి సర్టిఫికెట్ల జారీ చేయగా వాటిని అడ్డు పెట్టుకుని ఇక్కడ అరాచకాలు సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. దీంతో హైదరాబాద్‌లో పాగా వేసిన శరణార్థుల చట్టవిరుద్ధ కార్యకలాపాలతో స్థానిక ప్రజల భద్రతకు ముప్పుగా పరిణమించింది. నిజానికి వీరు చేస్తున్న అరాచకాలు భరించలేక మయన్మార్ నుంచి వారిని అక్కడి సర్కారుతరిమేయడంతో అక్రమంగా వెస్ట్ బెంగాల్, అసోం ద్వారా హైదరాబాద్ చేరుకుని ఇక్కడ అరాచకాలకు పాల్పడుతున్నారు.

అందుకే భారత ప్రభుత్వం అక్రమంగా భారత్‌లో స్థిర నివాసం ఉంటున్న వారిపై కఠినంగా వ్యవహరించడంతో వారి దేశాలకు డిపోర్ట్ చేసే చర్యలు చేపట్టడం హర్షణీయం. అలాగే హైదరాబాద్ నగరంలో అక్రమంగా పాగా వేసి సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు

# కేటీఆర్ లీగల్ నోటీసులు

- వెంటనే తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్ వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆల్ లీగల్ నోటీసులు పంపించారు. బీజేపీ నేతలకు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఇరువురు నేతలు కూడా బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. తనకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఉద్దేశపూర్వకంగానే వారు తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారని కేటీఆర్ తెలిపారు. రాజకీయాల కోసం వారు దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, అరవింద్‌లకు తన న్యాయవాదులతో నోటీసులను పంపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేటీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు ఆర్జించిందని, సెలబ్రిటీల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలను కేటీఆర్ కొట్టిపారేశారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తోందని, అయినప్పటికీ ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. ధర్మపురి అరవింద్ తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆయనకు పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు. డ్రగ్స్ సేవిస్తున్నారని, సరఫరా చేస్తున్నారని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

# ఇరాన్‌కు మద్దతుగా భారత్

**న్యూఢిల్లీ,**(ప్రశ్న న్యూస్) ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో తమ దేశానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారత్ వ్యతిరేకించడంపై ఇరాన్ హర్షం వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భారత్‌లోని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శనివారం ప్రకటించారు. ఇది అన్యాయమైన, రాజకీయ ప్రేరేపిత తీర్మానమని, దీనిని వ్యతిరేకించడం ద్వారా భారత్ న్యాయం, బహుపాక్షికత, జాతీయ సార్వభౌమత్వానికి కట్టుబడి ఉందని చాటిందని ఆయన ప్రశంసించారు.శుక్రవారం జరిగిన జఔఊఖీఆ 39వ ప్రత్యేక సమావేశంలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గతేడాది డిసెంబర్ 28 నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ఇరాన్ ప్రభుత్వం హింసాత్మకంగా అణచివేయడాన్ని ఈ తీర్మానం తీవ్రంగా ఖండించింది. ఈ అణచివేతలో వేలాది మంది పౌరులు, చిన్నారులు మరణించారని, అనేకమంది గాయపడ్డారని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానానికి అనుకూలంగా 25 దేశాలు, వ్యతిరేకంగా 7 దేశాలు ఓటు వేయగా, 14 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.ఈ తీర్మానం ద్వారా ఇరాన్‌పై స్వతంత్ర అంతర్జాతీయ నిజనిర్ధారణ కమిటీ పదవీ కాలాన్ని రెండేళ్లు, మానవ హక్కుల పరిస్థితులపై ప్రత్యేక ప్రతినిధి పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించారు. నిరసనల అణచివేతపై తక్షణమే దర్యాప్తు జరపాలని, చట్టవిరుద్ధ హత్యలు, చిత్రహింసలు, అక్రమ అరెస్టులను ఆపాలని ఇరాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ పరిణామాల నేపథ్యంలోనే భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చితో ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు, ఇరాన్‌లోని పరిస్థితుల దృష్ట్యా అక్కడికి వెళ్లవద్దని భారత ప్రభుత్వం తన పౌరులకు మరోసారి గట్టిగా సూచించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇరాన్‌కు ప్రయాణాలు మానుకోవాలని, ఇప్పటికే అక్కడ ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.

# విచ్చలవిడిగా క్వారీ అనుమతులు

-ప్రజలపై దాడి చేస్తున్న కోతులు,అడవి పందులు

- క్వారీల విధ్వంసం గ్రామాల్లోకి దూసుకొస్తున్న వన్య ప్రాణులు
- పర్యావరణ విధ్వంసానికి ప్రతి ఫలం
- రైతులను భయపెడుతున్న అడవి పందులు
- ఇది సహజ విపత్తు కాదు, మానవ తప్పదం
- పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రభుత్వం కృషి ఎక్కడ.?





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో గ్రానైట్, క్వారీ పరిశ్రమలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు అవుతుండటం పర్యావరణ సమతుల్యతను తీవ్రంగా దెబ్బతీస్తోంది. అడవులు నశించడంతో అటవీ ప్రాంతాల్లో ఉండాల్సిన వన్యప్రాణులు గ్రామీణ ప్రాంతాల వైపు తరలివస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా కోతులు, అడవి పందుల ఉధృతి రోజురోజుకు తీవ్రంగా పెరుగుతుండటం గ్రామీణ ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఒకప్పుడు గ్రామాల్లో కోతిని చూడాలంటే యాచకుల వెంట వచ్చే కోతులను చూసి చిన్నారులు, పెద్దలు సంబరపడేవారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తండోపతండాలుగా కోతులు ఇళ్లలోకి, తోటలోకి చొరబడి నిత్యావసర వస్తువులను ధ్వంసం చేయడమే కాకుండా, ప్రజలపై దాడులకు కూడా తెగబడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కోతులు మనుషులపై దాడి చేసి కరిచిన ఘటనలు చోటు చేసుకోవడం గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళనలకు కారణమవుతోంది. పండ్ల తోటలోకి కూరగాయల పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక అడవి పందుల సమస్య మరింత తీవ్రంగా మారింది. రాత్రివేళల్లో వ్యవసాయ క్షేత్రాల్లోకి చొరబడి పంటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయి. నెలల తరబడి శ్రమించి సాగు చేసిన వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలు ఒక్క రాత్రిలో నేలమట్టం అవుతున్నాయని, నెలల కొద్ది చేసిన కష్టం అడవి పందుల పాలు అవుతుందని, ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టంతో పాటు ప్రాణభద్రత కూడా ప్రశ్నార్థకంగా మారిందని గ్రామీణ రైతులు ఆందోళన చెందుతున్నారు.

### పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం..

అటవీ ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీలు, గుట్టలు, రహదారులు, పరిశ్రమల కోసం విస్తృతంగా చెట్లు నరుకుతుండటమే ఈ సమస్యకు మూలకారణం. అడవులు తగ్గిపోవడంతో వన్యప్రాణులకు ఆహారం, ఆశ్రయం లేక గ్రామాల వైపు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. ఇది సహజమైన ప్రక్రియే అయిన మానవ తప్పిదాల వల్లే ఈ పరిస్థితి తీవ్రతరమైందని విశ్లేషిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే పర్యావరణాన్ని పక్కనపెట్టి విచ్చలవిడిగా క్వారీ అనుమతులు ఇస్తూ పోతే, ఇలాంటి సంఘటనలు కాకపోతే ఇంకేం జరుగుతాయి. అని పలువురు పర్యావరణ పరిరక్షణ సంఘాల కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లితే, వన్యప్రాణులు మనుషుల మధ్య ఘర్షణలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే పునఃఆలోచన చేయాలని గుట్టలు,అటవీ ప్రాంతాల పరిరక్షణకు, కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణవాదులు కోరుతున్నారు. కొత్త క్వారీ అనుమతులపై సమగ్ర అధ్యయనం చేయాలని, ఇప్పటికే మంజూరైన క్వారీల వల్ల పర్యావరణంపై పడుతున్న ప్రభావాన్ని సమీక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు భద్రత కల్పించాలని సూచిస్తున్నారు. అడవులు ఉంటేనే వన్యప్రాణులు, వన్యప్రాణులు ఉంటేనే ప్రకృతి సమతుల్యత. ఆ సమతుల్యత దెబ్బతింటే దాని ప్రభావం చివరికి మనిషిపైనే పడుతుందన్న సత్యాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేయకపోతే, భవిష్యత్తులో మరింత తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్న నిపుణుల హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

మేడారం జాతరకు

# ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం

- రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**మేడారం**(ప్రశ్న న్యూస్) శ్రీ సమ్మక్క-సారలమ్మల మహాజాతర 2026ను పురస్కరించుకుని భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో మేడారంలో ఏర్పాటు చేసిన క్యూ లైన్ కాంప్లెక్సులు, బస్టాండ్ను శనివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. శనివారం ఉదయం మేడారం చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి ఆలయ పూజారులు ఆదివాసి సాంప్రదాయాలతో డోలు వాయిద్యాలతో ఆహ్వానం పలికారు.వనదేవతలను దర్శించుకున్న మంత్రి పొన్నం తమ ఎత్తు బెల్లం సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ మేడారం జాతరకు భారీ రవాణా ఏర్పాట్లు,4000 ఆర్టీసీ బస్సుల సౌకర్యం,మహిళలకు ఉచిత ప్రయాణం తప్పనిసరిగా ఉంటుందని మేడారం పర్యటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు అనంతరం మేడారంలో క్యూ లైన్ కాంప్లెక్స్, బస్టాండ్ ప్రారంభించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పాటు రాష్ట్రవ్యాప్తంగా 51 కేంద్రాల నుంచి దాదాపు 4000 ఆర్టీసీ బస్సులనుమేడారం జాతర కోసం ప్రణాళికాబద్ధంగా నడుపుతున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీ పెరిగితే మరిన్ని బస్సులు కూడా అందుబాటులో ఉంచేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు గుర్తు చేసిన మంత్రి, జాతర సందర్భంగా కూడా రాష్ట్రవ్యాప్తంగా మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులు సొంత వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల ద్వారానే మేడారానికి రావాలని కోరారు. సొంత వాహనాలతో వస్తే దూరంగా పార్కింగ్ చేయాల్సి రావడంతో పాటు నడకలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలు ప్రభుత్వ బస్సులనే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.జాతరలో 91 బస్ కేంద్రాల్లో క్యూ లైన్లు, షెల్టర్లు, తాగునీరు, వాష్రూములు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా బస్సులు మధ్యలో నిలిచిపోతే వెంటనే పరిష్కరించేందుకు క్రేన్లు, మొబైల్ టీమ్స్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ట్రాఫిక్ జామ్ కాకుండా జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈసారి ప్రత్యేకంగా చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 11 ప్రధాన బస్ స్టాండ్లలో పిల్లల పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి చేతికి ట్రాకింగ్ ట్యాగ్ కట్టే విధానంద్వారా తప్పిపోయిన పిల్లలను వెంటనే గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి సీతక్క సారథ్యంలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఫారెస్ట్, ఎకో టూరిజం దృష్ట్యా భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్న నేపథ్యంలో శాశ్వత బస్ స్టాండ్, శాశ్వత క్యూ లైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం తాత్కాలిక ఏర్పాట్లకు ఖర్చయ్యే కోట్ల రూపాయలను తగ్గించేందుకే శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే మహా జాతరలో భక్తులను క్షేమంగా తీసుకురావడం, తిరిగి స్వస్థలాలకు చేర్చడం రవాణా శాఖ ప్రధాన బాధ్యతగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# సింగరేణి రికార్డులను వెంటనే సీజ్ చేయాలి

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. రెండు పార్టీలూ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు అదే పనిలో ఉన్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే బీఆర్ఎస్ అవినీతిపై విచారణ జరుపుదామా అని మంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానిస్తున్నారని ఇదంతా చూస్తే రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అర్థమవుతోందని బండి సంజయ్ అన్నారు. సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన గనుల కేటాయింపులు, దోపిడీపై పూర్తిస్థాయి విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో దోపిడీపై ప్రశ్నిస్తే గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సాధన కోసం సింగరేణి కార్మికులు పోరాటాలు చేస్తే ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇప్పుడు మరింత ఎక్కువగా గనుల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన చేయకుండా సింగరేణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఆలస్యం జరిగితే అవి తారుమారు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో సింగరేణిని అప్పులపాలు చేసి, దోచుకున్న డబ్బుతోనే బీఆర్ఎస్ పార్టీని నడిపించారని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తీసుకొస్తామంటూ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఆ నిధులను మళ్లించడం పరిపాటిగా మారిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మేయర్, ఛైర్మన్ స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతుంటే, అసలు దోషులను సాక్షులుగా ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. ఇలా చేస్తే ఫోన్ ట్యాపింగ్ చేసిన అసలు నిందితులను కాపాడుతున్నట్టేనని ఆరోపించారు. సిట్?పై ప్రభుత్వ ఒత్తిడి ఉంటే దాని విశ్వసనీయత కోల్పోతుందని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడుతున్నారని, ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ దేవాలయంలో కుటుంబంతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. హీరోయిన్లు, వ్యాపారులు, బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల నంబర్లను కూడా మావోయిస్టుల జాబితాలో పెట్టి ట్యాపింగ్ చేయలేదా అని నిలదీశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588